


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 01 ఏప్రిల్ 2022 సంపుటి:03 సంచిక:201 పేజీలు:4 వెల: రూ 3-00


# శాశ్వత భూ హక్కుపై సీఎం సమీక్ష



తాడేపల్లి: లంచాలకు, అవినీతికి తావులేకుండా సమగ్ర భూ సర్వే జరగాలని, ఈ విషయంలో దేశానికే రాష్ట్రం దిక్సూచిగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు ౘ భూ రక్ష పథకంపై గురువారం క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా.. సమగ్ర సర్వేకు సంబంధించిన వివరాలను సీఎం జగన్‌కు అధికారులు అందించారు. అంతేకాదు సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సీఎం జగన్ పరిశీలించారు. ఏప్రిల్ 5వ తేదీకల్లా భూ సర్వేకోసం 41 అత్యాధునిక డ్రోన్లు సర్వే పనుల్లో నిమగ్నమవుతాయని, వేగవంతంగా పనులు చేయడానికి మరో 20 డ్రోన్లను కూడా కొనుగోలు చేస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఆపై సీఎం జగన్ అధికారులతో..

వెబ్‌ల్యాండ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, అవినీతి.. లంచాలకు తావులేకుండా అత్యంత పారదర్శక పద్ధతుల్లో ఇది జరగాలని సీఎం వైఎస్ జగన్.. అధికారులకు సూచించారు. అనుసరించాల్సిన విధానాలు, ఎస్‌ఓపీలను తయారు చేయాలని, రికార్డులను ఎవ్వరూ మార్చలేని విధంగా, ట్యాంపర్ చేయలేని విధంగా రూపొందించాలని ఆదేశించారు. కేవలం ఎలక్ట్రానిక్ పద్ధతుల్లోనే కాకుండా, ఫిజికల్ రికార్డులు కూడా తయారుచేయాలని, ఆ ఫిజికల్ డాక్యుమెంట్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులతో చెప్పారు. సబ్ డివిజన్‌కోసం దరఖాస్తు పెట్టిన వెంటనే సర్వే జరిగేలా చూడాలన్న సీఎం జగన్.. అంతిమంగా సచివాలయాల స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగాలని స్పష్టం చేశారు.

ఎక్కడైనా లంచాలు తీసుకుంటే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే.

భూ సమస్యల పరిష్కారానికి మొబైల్ ట్రైబ్యునల్స్ ఏర్పాటు చేయాలి. తద్వారా స్థానికంగా ఉన్న సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారం అవుతాయి.

భూ యజమానులకు క్లియర్ టైటిల్స్ ఇచ్చేనాటికి.. దాదాపుగా వివాదాలు లేకుండా చూడాలి.

న్యాయశాఖను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామిగా చేయాలి.

సమగ్రంగా ఓ రోడ్‌మ్యాప్‌ను కూడా తయారు చేయాలి.

భూ సర్వే, రికార్డులు తదితర అంశాల్లో దేశానికి ఒక దిక్సూచిగా ఏపీ నిలవాలని సీఎం జగన్ ఆకాంక్ష.

అందుకే సీనియర్ అధికారులను, సీనియర్ మంత్రులను ఇందులో భాగస్వాములుగా చేసినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు.

ఇక మొత్తంగా భూ సర్వే కోసం 154 డ్రోన్లను వినియోగిస్తామన్న అధికారులు.. ఇప్పటివరకూ 1,441 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేసినట్లు సీఎం జగన్‌కు వివరించారు. వర్షాకాలం వచ్చేలోగా వీలైనంత మేర డ్రోన్ సర్వే నిర్వహించడానికి ఏర్పాటు చేసుకున్నామన్న అధికారులు.. రెవెన్యూ విలేజ్ చొప్పున సర్వే చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

సర్వే ఫలితాలు పూర్తిగా అందేలా అదేసమయంలో రికార్డుల స్వచ్ఛీకరణ.

వెబ్ ల్యాండ్ అప్‌డేషన్, గ్రామ ల్యాండ్ రిజిస్టర్ అప్‌డేషన్, గ్రామ ఖాతా రిజిస్టర్, దీంతోపాటు జగనన్న భూ హక్కు పత్రం అందజేత.



గ్రామ సచివాలయాల వారీగా.. భూ వివరాలను అప్‌డేషన్ చేయనున్న అధికారులు.

తద్వారా.. గతంలో వెబ్‌ల్యాండ్ సందర్భంగా తలెత్తిన సమస్యలకు పరిష్కారం.

5,200 గ్రామాల్లో 2023 జులై నెలాఖరుకు, 5,700 గ్రామాల్లో 2023 ఆగస్టు నెలాఖరు కల్లా, సెప్టెంబరు నెలాఖరు నాటికి 6,460 గ్రామాల్లో సర్వే పూర్తిచేసి క్లియర్ టైటిల్స్ ఇచ్చేలా కార్యాచరణ పూర్తి. ఓఆర్ఐ (ఆర్థోరెక్టిఫైడ్ రాడార్ ఇమేజెస్) చిత్రాల ప్రక్రియ మొదటి విడత గ్రామాల్లో ఈ ఏడాది నవంబర్ నెలాఖరు నాటికి, రెండో విడత గ్రామాల్లో డిసెంబర్ నెలాఖరు నాటికి, మూడోవిడత గ్రామాల్లో జనవరి నెలాఖరు నాటికి పూర్తవుతాయని చెప్పిన అధికారులు. ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి(రెవెన్యూశాఖ) ధర్మాన కృష్ణదాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లాం, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, రెవెన్యూశాఖ కమిషనర్ సిద్దార్థ జైన్.. ఇతర అధికారులు హాజరయ్యారు.

# సైన్యంపై పుతిన్ ఆగ్రహం



మాస్కో, మార్చి 31, (న్యూస్ పల్స్)ఉక్రెయిన్‌పై దండయాత్ర విషయంలో పుతిన్ అంచనాలు తప్పాయా? పశ్చిమ దేశాల ఆంక్షల ప్రభావంతో క్రెమ్లిమ్ ఇబ్బందుల్లో చిక్కుకుందా? అంటే అవుననే సమాధానం వస్తుంది. టర్కీలో మూడు రోజుల పాటు జరిగిన శాంతి చర్చలు ఆశాజనకంగా సాగి.. అంతలోనే ఆవిరయ్యాయి. సైనిక కార్యకలాపాలను తగ్గిస్తామని ఇచ్చిన మాటను రష్యా మరోసారి తప్పింది. పలు నగరాలపై బాంబులు, క్షిపణులతో విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు మరోసారి రష్యా వైఖరిని దుయ్యబట్టారు. ఉక్రెయిన్‌లోని కీవ్, చెర్నిహైవ్ నగరాలలో సైనిక కార్యకలాపాలను తగ్గించుకుంటామని శాంతి చర్చల సందర్భంగా హామీ ఇచ్చిన రష్యా.. దానిని నిలబెట్టుకోవడంలో మాత్రం విఫలమయ్యింది. బుధవారం ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాల్లో రష్యా భీకర దాడులు కొనసాగాయి. మెకలైవ్‌లోని గవర్నర్ నివాసంపై జరిపిన క్షిపణి దాడిలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. గవర్నర్ వింట్‌లిమ్ లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో మరో 33 మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. తనను సైన్యం తప్పుదారి పట్టించిందని వ్లాదిమిర్ పుతిన్ ఆగ్రహంతో ఉన్నారని అమెరికా నిఘా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, కీవ్, చెర్నిహైవ్ సహా పలు నగరాల్లోని జనావాసాలపై రష్యా సైన్యం బాంబు దాడులు, క్రెమ్లిన్ ఆయుధ డిపోను ఉక్రెయిన్ సైన్యం పేల్చివేయడం వంటి పరిణామాలతో ఇస్తాంబుల్ వేదికగా జరిగిన చర్చలు ఫలించాయని భావించిన పాశ్చాత్య దేశాల ఆశలు ఆవిరయ్యాయి. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలైన తర్వాత 4 మిలియన్ల మంది శరణార్థులుగా మారినట్టు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఉక్రెయిన్‌లోని ప్రతి 10 మందిలో ఒకరు దేశం విడిచి వెళ్లిపోయారని పేర్కొంది. అలాగే, ఉక్రెయిన్‌లోని 65 శాతం మంది తమ ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. వ్యూహాత్మక నగరం ఇర్పిన్ నుంచి వాయువ్య కీవ్ వరకూ భీకర పేలుళ్లు వినబడినట్టు ఏఎఫ్‌పీ నివేదికలు పేర్కొన్నాయి. మరోవైపు, జాతినుద్దేశించి ప్రసంగించిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ.. తాము ఎవ్వర్నీ నమ్మబోమని, మా భూభాగంలోని ప్రతి అంగుళం కోసం పోరాటం కొనసాగుతుందని పునరుద్ఘాటించారు.

# కాంగ్రెస్ వల్లే నేను రాజ్యసభకు రాగలిగాను: విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ఆనాడు తమపై తప్పుడు కేసులు బనాయించడం వల్లనే తాను రాజ్యసభకు రాగలిగానని వైఎస్సార్సీపీ సభ్యుడు విజయసాయి రెడ్డి ఛలోక్తి విసిరారు. ఆయనతోపాటు రానున్న రెండు నెలల్లో పదవీ విరమణ చేస్తున్న 72 మంది రాజ్యసభ సభ్యులకు వీడ్కోలు పలికేందుకు గురువారం రాజ్యసభలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు... తనను రాజ్యసభకు ఎంపిక చేసి పంపించినందుకు ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ చైర్మన్‌గా క్రమశిక్షణ,



విలువలను, సభా మర్యాదను కాపాడేందుకు కృషి చేస్తున్న వెంకయ్యనాయుడు నాయకత్వంలో ఈ సభలో సభ్యుడిగా కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. చెన్నైలో చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న తాను రాజ్యసభ సభ్యుడి స్థాయికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు విజయసాయి అన్నారు. సభా కార్యక్రమాలలో తనకు సలహాలు, సూచనలు ఇచ్చిన కాంగ్రెస్ సభ్యుడు జైరాం రమేష్‌కు తన గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అలాగే రాజ్యసభకు ఎన్నికైన సమయంలో తనకు మార్గదర్శనం చేసిన అకాలీదళ్ సభ్యుడు నరేష్ గుజ్రాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విజయసాయి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. టూరిజం, ట్రాన్స్‌పోర్ట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా విశేష ప్రతిభ చూపిన టీజీ వెంకటేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రిటైర్ అవుతున్న సహచర సభ్యులందరికీ విజయసాయి హృదయపూర్వక వీడ్కోలు, అభినందనలు చెప్పారు.

# సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీసీ మంత్రుల సమావేశం



తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీసీ మంత్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన కృష్ణదాస్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సీదిరి అప్పలరాజు, శంకరనారాయణ హాజరయ్యారు. రానున్న రోజుల్లో జిల్లాల వారీగా బీసీ సదస్సులు నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం వచ్చాక బీసీలకు చేసిన మేళ్లపై క్షేత్రస్థాయిలో వివరించాలని నిర్ణయం తీసుకున్నారు. తొలుత రెండు, మూడు జిల్లాలకు కలిపి సమావేశం ఏర్పాటు చేయనున్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# జగన్ అసమర్థ పాలనకు విద్యుత్ ఛార్జీల పెంపే నిదర్శనం

## అచ్చెన్నాయుడు



అమరావతి స్విచ్ వేయకుండానే జగన్ ప్రజలకు విద్యుత్ షాకిస్తున్నారని.. తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు. పాదయాత్రలో విద్యుత్ ఛార్జీలు పూర్తిగా తగ్గించేస్తానని ఊరూరా చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతూ ప్రజలను నయవంచన చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత సీఎం జగన్ దేనని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. జగన్ అసమర్థ పాలనకు విద్యుత్ ఛార్జీల పెంపు నిదర్శనమని తెలిపారు. స్విచ్ వేయకుండానే జగన్ రెడ్డి ప్రజలను విద్యుత్ షాక్లకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి ఇప్పటికీ ఐదు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ. 11,600 కోట్ల భారం మోపారన్నారు. ప్రస్తుత ఛార్జీల పెంపుతో ప్రజలపై ఏడాదికి మరో రూ. 4,400 కోట్ల భారం పడనుందని తెలిపారు. జగన్ రెడ్డి తన చేతగానితనంతో ఒకవైపు విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. మరోవైపు ప్రజలపై పెనుభారం మోపుతున్నారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. పాలన చేతగాకపోతే దిగిపోవాలేగానీ... పన్నులు, ఛార్జీలు పెంచుతూ ప్రజలను దోచుకోవద్దని హితవు పలికారు. ఛార్జీలు తగ్గించే వరకు జగన్ను విడిచిపెట్టే సమస్యే లేదు..: పాదయాత్రలో విద్యుత్ ఛార్జీలు పూర్తిగా తగ్గించేస్తానని ఊరూరా చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతూ ప్రజలను నయవంచన చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. జగన్ రెడ్డి పలాన దానిపై పన్నులు పెంచలేదని చెప్పగలరా అని ప్రశ్నించారు. చెత్తపన్ను దగ్గర నుంచి... నిత్యావసర వస్తువులు, విద్యుత్ ఛార్జీలు వరకు ప్రతీది పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. పల్లె, పల్లెకు జగన్ రెడ్డి దుర్మార్గాన్ని ప్రజలకు వివరించి.. ఛార్జీలు తగ్గించే వరకు జగన్ రెడ్డిని విడిచిపెట్టే సమస్యే లేదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

విజనరీకి.. ప్రిజనరీకి తేడా నేటి విద్యుత్ ధరలే..: రాష్ట్రంలో విసనకర్రలు, లాంతర్ల పథకం అమలుకు వైకాపా ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని.. శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. పిచ్చి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుల్లోనే కాదు.. అధిక విద్యుత్ ధరల్లోనూ ఏపీ టాప్లో ఉందని దుయ్యబట్టారు. విజనరీకి.. ప్రిజనరీకి తేడా నేటి విద్యుత్ ధరలేనని యనమల అన్నారు. విజనరీ పాలనలో ధరలు పెంచిందే లేదు


VISION BHARATH REPORTER
విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE:
9494498787,9440232308.

# సంపాదకీయం

శుక్రవారం 01 ఏప్రిల్ 2022

## భారంగా మారుతున్న పెట్రోలు

అనుకున్నట్టే పెట్రోల్, డీజెల్, వంటగ్యాస్ ధరలు పెరిగిపోయాయి. 5 రాష్ట్రాల ఎన్నికల కారణంగా నాలుగున్నర మాసాల పాటు స్థిరంగా, పెంపులేకుండా వున్న వీటి ధరలు మంగళవారం నుంచి మళ్లీ విజృంభించడం మొదలుపెట్టాయి. మంగళవారం నాడు డీజెల్, పెట్రోల్‌పై లీటర్ వద్ద 80 పైసలు పెంచిన చమురు కంపెనీలు బుధవారం నాడు రెండింటిపైనా మరి 80 పైసలు వడ్డించాయి. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా వీటి ధరల రోజువారీ పెంపు సాగిపోనున్నదని స్పష్టపడుతున్నది. తాజా పెంపుతో దేశమంతటా ఈ రెండింటి ధరలు రూ. 100 దాటిపోతున్నాయి. ముందు ముందు ఇంకా పేట్రేగనున్నాయి. వంట గ్యాస్‌పై ఒకేసారి రూ. 50 పెంచడం దారుణాతిదారుణం. ఈ పెంపుతో వంట గ్యాస్ సిలెండర్ ధర రూ. 1000 మించిపోతున్నది. పేద, మధ్య తరగతి గృహిణుల కంట కన్నీరు తెప్పిస్తున్నది. నికరాదాయ వర్గాల బడ్జెట్లు ఈ దెబ్బతో తల్లకిందులవుతాయి. డీజెల్ ధర పెంపుతో నిత్యావసర సరకుల ధరలు ఆకాశాన్నంటుతాయి. మంట నూనెలుగా మారి బెదిరిస్తున్న వంట నూనెలు మరింత ప్రియం కానున్నాయికీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక రాజకీయ కల్లోలాలు తలెత్తుతాయి. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత నట్టిళ్లలో అశాంతిని సృష్టించి దానిని వీధుల్లోకి రప్పిస్తుంది. ప్రభుత్వాలు ఈ విషయాన్ని గమనించి అడుగులు వేయవలసి వుంటుంది. పెరిగిన పెట్రోల్, డీజెల్ ధరల కారణంగా ద్విచక్ర వాహనదారులు వాటిని మూలపడేసి ప్రజా రవాణాను ఆశ్రయించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా వుండడానికి పెట్రోల్, డీజెల్‌పై కేంద్రం వసూలు చేస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించుకోడం ఆచరించదగిన ఒక మంచి మార్గం. ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించుకునే మేర వీటి ధరలు తగ్గుతాయి, ప్రజలకు ఉపశమనం కలుగుతుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు గత నవంబర్ 3వ తేదీన పెట్రోల్, డీజెల్‌పై స్పెషల్ ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. పెట్రోల్ పైన రూ. 5, డీజెల్‌పైన రూ. 10 తక్కువ చేసింది. అది కొంత ఊరట కలిగించింది. కేంద్ర ప్రభుత్వం విధించే స్పెషల్ సుంకాలలో రాష్ట్రాలకు వాటా వుండదు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తన ఆదాయానికి ఈ స్పెషల్ సుంకాల విధింపుపై ఆధారపడడం ఎక్కువైంది. పెట్రోల్ చిల్లర ధరలో 54 శాతం కేంద్ర, రాష్ట్రాలు విధించే పన్నుల కిందే పోతుంది. అలాగే డీజెల్ ధరలో 49 శాతం ఈ పన్నులే వుంటాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ప్రతి లీటర్ వద్ద రూ. 32.9 మేరకు ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్నది. అలాగే డీజెల్ మీద రూ. 31.8 తీసుకుంటున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే అమ్మకపు పన్ను లేదా విలువ ఆధారిత పన్నులు ఇందుకు అదనంగా వుంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజెల్‌పై తాము వసూలు చేసే పన్నులను గణనీయంగా తగ్గించుకోగలిగితే ప్రజలపై భారం తగ్గి వాటిని సునాయాసంగా కొనుగోలు చేయగలుగుతారు. పన్నుల వ్యవస్థలో సహేతుకమైన మార్పులు చేయలేక ప్రభుత్వాలు అందుబాటులో, అనువుగా వున్న సాధారణ జనాన్ని దోచుకోడం అలవాటు చేసుకున్నాయి. పెట్రోల్, డీజెల్, వంటగ్యాస్‌పై పన్ను అక్కడికక్కడే చేతికి వచ్చి ఖజానాలను నింపుతాయి కాబట్టి వాటిని తగ్గించుకోడానికి అవి వెనుకాడుతాయి. వస్తు, సేవల పన్ను నుంచి పెట్రోల్, డీజెల్‌ను మినహాయించడంలో ఆంతర్యం వాటి మీద తాము ఎప్పుడుబడితే అప్పుడు పన్నులను విధించి రాబడి పెంచుకోవాలనుకోడమే. దేశంలో వినియోగిస్తున్న చమురులో 85 శాతం దిగుమతి చేసుకుంటున్నదే. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలేవీ ఫలించలేదు. ప్రభుత్వరంగ సంస్థ అయిన వొఎన్‌జిసి కష్టపడి శోధించిన చమురు, గ్యాస్ నిక్షేపాలను పూర్తి స్థాయిలో వెలికి తీయకుండానే ఈ రంగంలో ప్రైవేటుకు అవకాశం కల్పించారు. దానితో ప్రైవేటు కంపెనీలు బాగుపడడం మొదలైంది. ఆ మేరకు ప్రభుత్వరంగం కృశించిపోయింది. క్రూడ్ అంతర్జాతీయ ధర బ్యారెల్ 100 డాలర్ల వద్ద వుంటే డీజెల్, పెట్రోల్ ధరలను లీటర్ వద్ద 9 నుంచి 12 రూపాయలు పెంచవలసి వుంటుందని అంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర 110120 డాలర్లకు ఎగబాకితే దేశీయంగా పెట్రోల్, డీజెల్ ధరలను 1520 రూపాయలు అధికం చేయవలసి వుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ లెక్కన అతి త్వరలోనే దేశంలో పెట్రోల్, డీజెల్ ధరలు కనీసంగా రూ.115 లకు చేరే ప్రమాదమున్నది. ప్రభుత్వాలు కొత్త ఆలోచన చేసి సాధారణ ప్రజలను ఈ దుర్భర భారం నుంచి కాపాడవలసి వుంది.

# దగ్గుబాటి వ్యూహాత్మకమౌనమేనా

ఒంగోలు, మార్చి 31,ఏపీ రాజకీయాల్లో ఒకప్పుడు కీలకమైన ఆ నేత.. ప్రస్తుతం సైలెంట్ అయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి అనంతర పరిస్థితులు ఆయన్ను రాజకీయాలకు దూరం చేశాయి. ఆయన భార్య జాతీయస్థాయిలో కీలకంగా ఉండటంతో తనకెందుకు వచ్చిన రాజకీయాలు అని అనుకున్నారు. కానీ.. కుమారుడి కోసం ఆ ఆలోచన మార్చుకున్నట్టు టాక్. ఇంతకీ ఆయన దారేది? ఎవరా నాయకుడు?దగ్గుబాటి వెంకటేశ్వరరావు. మాజీ సీఎం చంద్రబాబు కంటే సీనియర్‌గా తెలుగుదేశం పార్టీలో ఆయన ప్రస్థానం కొనసాగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీతోపాటు ప్రస్తుతం ప్రధాన పార్టీలలో కొనసాగుతున్న పలువురు రాజకీయ నేతలు దగ్గుబాటు ఆశీస్సులతో ఎదిగిన వారే. టీడీపీని వీడాక కాంగ్రెస్‌లో చేరారు దగ్గుబాటి. 2004, 2009లో ప్రకాశం జిల్లా పర్చూరు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. తన రాజకీయ జీవితంలో మొత్తం ఐదుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి లోక్‌సభ సభ్యుడిగా.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి జిల్లాతోపాటు రాష్ట్ర రాజకీయాలను శాసించారు దగ్గుబాటి.రాష్ట్ర విభజన తర్వాత రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్టు దగ్గుబాటి ప్రకటించారు. తన ఫ్యామిలీ నుంచి పురందేశ్వరి ఒక్కరే రాజకీయాల్లో ఉంటారని ఆయన చెప్పారు. కానీ.. మారిన పరిణామాలతో 2019లో వైసీపీలో చేరారు. పర్చూరు నుంచి తన కుమారుడు హితేష్ చెంచురామ్‌ను పోటీకి దింపాలని చూశారు. అయితే కుమారుడికి అమెరికా పౌరసత్వ సమస్య ఎన్నికల నాటికి క్లియర్ కాకపోవడంతో దగ్గుబాటే బరిలో దిగాల్సి వచ్చింది. వైసీపీ తరఫున పోటీ చేసిన ఆయన తొలిసారి ఓడిపోయారుదగ్గుబాటి పురందేశ్వరి 2004, 2009లో బాపట్ల, విశాఖ నుంచి కాంగ్రెస్ ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత బీజేపీలోకి వెళ్లారు పురందేశ్వరి. ప్రస్తుతం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2019లో దగ్గుబాటి వైసీపీలో చేరే సమయానికి ఆమె బీజేపీలో ఉండటం.. తరచూ వైసీపీపై తీవ్ర విమర్శలు చేస్తుండటంతో.. ఇద్దరూ ఒకే పార్టీలో ఉండాలని.. చేరో పార్టీలో ఉంటూ విమర్శలు చేయడం సరికాదని వైసీపీ పెద్దలు చెప్పడంతో.. దగ్గుబాటి అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అడపాదడపా కారంచేడులో తన వ్యక్తిగత కార్యక్రమాల్లో కనిపిస్తుండటంతప్ప ప్రజల్లోకి వచ్చింది లేదు. ఈ ఏడాది సంక్రాంతికి తన ఇంటికి వచ్చిన బావమరిది, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణను వీడియో తీస్తూ ఎంజాయ్ చేశారు దగ్గుబాటి. బాలయ్య నాలుగు రోజులపాటు అక్కా బావల దగ్గరే ఉండటంతో.. వారిని టీడీపీలోకి ఆహ్వానిస్తారేమోనని అనుకున్నారు. కానీ.. అలాంటి సంకేతాలు రాలేదు. రాజకీయ విభేదాలతో తోడల్లుళ్లు దగ్గుబాటి వెంకటేశ్వరరావు, చంద్రబాబు ప్రత్యర్థుగా మారిపోయారు. కుటుంబ కార్యక్రమాల్లోనూ పెద్దగా కలిసింది లేదు. కానీ.. ఎన్టీఆర్ పెద్ద కూతురు ఉమామహేశ్వరి కుమార్తె వివాహ వేడుకలో దగ్గుబాటి, చంద్రబాబు ఆప్యాయంగా మాట్లాడుకోవడంతో ఇద్దరూ కలిసిపోతారనే టాక్ మొదలైంది. ఈ క్రమంలో జరుగుతున్న ప్రచారమే ఆసక్తిగా ఉందిదగ్గుబాటి కుమారుడు హితేష్ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చి.. చీరాలలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. ఆయన కుమారుడు నిజంగానే టీడీపీలోకి వెళ్తారా? రెండు కుటుంబాలు కలిసిపోతాయా? అనే ప్రశ్నలు ఉన్నాయి. అయితే ఇప్పటి రాజకీయాలు తనకు సరిపడవని పలు సందర్భాలలో దగ్గుబాటి చెప్పుకొచ్చేవారు. రాజకీయ వారసుడిగా హితేష్‌ను ఓంగా పోటీ చేయించాలన్న ఆలోచననూ విరమించుకున్నారట దగ్గుబాటి. విపరీతంగా డబ్బులు ఖర్చు చేయాల్సి ఉండటం.. అడ్డమైనవారికి అణిగిమణిగి ఉండటం వంటివి తమ ఒంటికి పడవని చెబుతున్నారట. అంతేకాదు.. హితేష్ వ్యాపారం చేసుకుంటూ హ్యాపీగా ఉన్నారని.. అతన్ని రాజకీయాల్లోకి దించి పాడు చేయడం అనవసరం అంటున్నారట. పురందేశ్వరి ఎలాగూ బీజేపీలో జాతీయ నేతగా ఉన్నారు. ఆమెఒక్కరే ఫ్యామిలీనుంచి యాక్టివ్‌గా ఉండాలనేది ఆయన అభిమతం. కుటుంబాన్ని.. సొంత వ్యాపారాలను చూసుకోవడానికి ఎవరో ఒకరు అందుబాటులో ఉండాలని భావించి దగ్గుబాటి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారనేది అనుచరుల మాట. అయితే నిజంగానే ఆయన సైలెంట్‌గా ఉన్నారా? లేక వ్యూహాత్మకా అనేది ప్రశ్న. భవిష్యత్‌లో మళ్లీ మనసు మార్చుకుంటారా? చెప్పిన మాటకే కట్టుబడతారో చూడాలి.

# వాటర్ ప్లాంట్ల దందా



అనంతపురం, మార్చి 31, అనంతపురం జిల్లాలో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మినరల్ పేరుతో అక్రమ దందా చేస్తున్నారు. వివిధ మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థలో నీటి సరఫరా అంతంత మాత్రంగానే సరఫరా అవుతుండడం...ఇదే అదునుగా వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు మినరల్ వాటర్ పేరిట గరలాన్ని ప్రజలకు అంటగడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. భారతీయ ప్రమాణాల సంస్థ గుర్తింపు లేకుండా జిల్లాలో మూడు వేలకు పైగా ప్లాంట్లు నిర్వహిస్తున్నారు. ఇందులో 11 ప్లాంట్లకు మాత్రమే ఐఎస్ఐ గుర్తింపు ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి. జిల్లా వ్యాప్తంగా రూ 10 నుంచి 15 లక్షల మంది మినరల్ నీటిని తాగుతూ అనారోగ్యం తెచ్చుకునే పరిస్థితి నెలకొనింది. తాగునీటి నాణ్యతను పరిశీలించాల్సిన రెవెన్యూ, ఫుడ్‌కంట్రోల్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారు. వాస్తవంగా బీఐఎస్ 60 రకాల నాణ్యత ప్రమాణాల పాటించాలని దిశానిర్దేశం చేస్తోంది. కానీ నీటి శుద్ధి ప్లాంట్లు ప్రమాణాలను గాలికొదిలేసి అందులో పట్టుమని బేసిక్ ప్రమాణాలు కూడా పాటించడం లేదు. బీఐఎస్ మార్గదర్శకాల ప్రకారం ఫిల్టర్ ప్లాంట్లలో శుద్ధి చేసిన నీటిలో కరిగిన ఘన పదార్థాల మొతాదు లీటరు నీటికి 100?150 మి.గ్రా ఉండాలి. కానీ ఎక్కడా ఆ నిబంధన పాటించడం లేదు. లీటరు నీటిలో క్యాల్షియం 75 మిల్లీ గ్రాములు, మెగ్నీషియం 30 మిల్లీ గ్రాములు ఉండాలి. అయితే ఇక్కడి ప్లాంట్లలో వివిధ రసాయనాలు కలిపి ఇచ్చేస్తున్నారు. ఫ్లోరైడ్ మోతాదు ఒక మిల్లి గ్రామ్ మించకూడదు. ఐరన్‌మోతాదు 0.3 మి.గ్రా ఉండాలి. వాటర్ ప్లాంట్ల నిర్వాహకులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్రమత్తులో ఉన్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. అనధికారికంగా ప్లాంట్ నిర్వాహకులు యథేచ్ఛగా నీటి వ్యాపారం చేస్తున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇక ఆహార కల్తీ నిరోధకశాఖలో ఐదుగురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు గాను ఒకరు మాత్రమే ఉన్నారు. ఆయన కూడా నెల క్రితం ట్రైనింగ్‌కు వెళ్లారు. ఇక అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఇక పూర్తిస్థాయిలో రెవెన్యూ అధికారులే చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ వారు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. తాగునీటి వ్యాపారం రూ.కోట్లలో జరుగుతోంది. జిల్లాలో దాదాపుగా 43 లక్షల మంది జనాభా ఉంది. వీరిలో సగం మంది మినరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. బిందె రూ 6 నుంచి 10, క్యాన్ రూ 20తో వాటర్ ప్లాంట్ నిర్వాహకులు విక్రయిస్తున్నారు. ఇలా రోజూ రూ కోటికిపైగా జలవ్యాపారం జరుగుతోంది. అనంతపురం నగరపాలక సంస్థ, మిగితా 11 మునిసిపాలిటీల్లో నీరు పూర్తీ స్థాయిలో సరఫరా చేయడం లేదు. కేటాయించిన ఎంఎల్‌డీ కంటే తక్కువే పదుల సంఖ్యలో మునిసిపాలిటీలకు నీరు సరఫరా అవుతోంది. అసలే వేసవికాలం కావడంతో నీరు సరిగా వస్తుందో లేదోనని ముందస్తుగా ప్రజలు నీటిని కొనుగోలు చేస్తున్నారు. అనంతపురం, హిందూపురం, ధర్మవరం, గుంతకల్లు, గుత్తి, పామిడి, కళ్యాణదుర్గం, పుట్టపర్తి, మడకశిర, రాయదుర్గం, కదిరి తదితర ప్రాంతాల్లోని లక్షలాది మంది మినరల్ గరళాన్ని తాగుతున్నారు.

# నాసిరకం మందులతో పరేషాన్

ఒంగోలు, మార్చి 31ప్రభుత్వ వైద్యశాలల్లో నాసిరకం మందులు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. నాసిరకం మందులు తయారు చేస్తున్న మందుల కంపెనీలు రాష్ట్ర స్థాయిలో మందుల సరఫరాకు కమీషన్లు ఇచ్చి కాంట్రాక్టులు పొందుతున్నాయి. ఒంగోలు డ్రగ్ఇన్‌స్పెక్టర్ కొన్ని రకాల మందులను ఈ మధ్య కాలంలో నాణ్యతా పరీక్షల కోసం ల్యాబొరేటరీలకు పంపించారు. ఈ పరీక్షలలో చాలా వరకూ కంపెనీలు నెగ్గలేదు. పైగా కొన్ని కంపెనీలు సెంట్రల్ ల్యాబొరేటరీలకు తమ మందులను పంపినా అక్కడ కూడా నెగ్గలేదు. దీంతో ఇటువంటి నాణ్యతా లోపం ఉన్న మందులను సరఫరా చేసిన కంపెనీలపై అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. గతంలో కంపెనీలు మందులను సరఫరా చేసిన అనంతరం రాష్ట్ర స్థాయిలోనే నాణ్యతాపరీక్షలకు పంపించే వారు. ఆ పరీక్షలలో నాణ్యమైన మందులు అని తేలితేనే జిల్లాలకు పంపించేవారు. అయితే నాలుగేళ్లుగా జిల్లాలకు పంపించి, అక్కడ నుంచి మందుల నాణ్యతకు ల్యాబొరేటరీలకు పంపుతున్నారు. ఈ సమయాన్నే క్వారన్‌టైమ్ అంటారు. అయితే మందులకు సంబంధించిన నాణ్యతా నివేదికలు రాకుండానే మందులు క్షేత్ర స్థాయిలో అయిపోతుండటంతో విడుదల చేస్తున్నారు. దీంతో మందులు వాడిన తర్వాత నాణ్యతా పరీక్షలలో మందుల కంపెనీలు నిలబడటంలేదు. అయితే అప్పటికే మందులను దాదాపు పూర్తి స్థాయిలో రోగులు వినియోగిస్తున్నారు. యాంటి బయోటెక్ ఈ మందును అనేక రోగాలకు, జ్వరాలకు వైద్యులు విరివిగా వాడుతుంటారు. ప్రభుత్వ వైద్యశాలలో ఎక్కువగా వాడే రెండు, మూడు రకాల యాంటి బయోటెక్‌లలో దీనిది రెండో స్థానం. జలుబు, దగ్గు, గొంతు నొప్పి, తదితర కారణాలతో వచ్చే జ్వరాలకు వాడుతుంటారు. ఇంతటి ముఖ్య అవసరమైన ఈ యాంటిబయోటెక్‌ను ఈ మధ్య కాలంలో స్టాండార్ట్ ఫార్మస్యూటికల్స్ అనే కోల్‌కతాకు చెందిన కంపెనీ సరఫరా చేసింది. ఈ కంపెనీ బ్యాచ్ నెంబర్ సిఎల్ఎండీ 743 కింద 1,90,000ల ట్యాబ్లెట్‌లను సరఫరా చేసింది. అయితే కంపెనీ తయారు చేసిన ఈ మందుల నాణ్యతపై అధికారులకు అనుమానం రావడంతో ఒంగోలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మందులను పరీక్షల నిమిత్తం ల్యాబొరేటరీలకు పంపించారు. అక్కడ నాణ్యత లేనట్లు నిర్ధారణ అయింది. ఈ విషయంపై కంపెనీకి నోటీసులు ఇవ్వడంతో కంపెనీ సెంట్రల్ ల్యాబొరేటరీకి నాణ్యత పరీక్షల కోసం పంపగా అక్కడ కూడా




మందులు నాణ్యత లేవన్నట్లు నివేదిక వచ్చింది. దీంతో అధికారులు సదరు కంపెనీపై ఒంగోలు కోర్టులో కేసు నమోదు చేశారు. అయితే కంపెనీ సరఫరా చేసిన లక్షా తొంభైవేల మాత్రలను అధికారులు నివేదికలు రాకుండానే పీహెచ్‌సీలకు, ప్రాంతీయ వైద్యశాలలకు పంపించారు. అక్కడి వైద్యులు రోగులకు కూడా వాడారు. మిగిలిన 1800 మాత్రలను మాత్రమే వెనక్కి తెప్పించారు. ఇటువంటి నాసిరకం మందులు వాడటంతో చాలా మందికి రోగం నయం కావడంలేదు. పైగా ఎక్కువ శక్తివంతమైన యాంటిబయోటెక్‌లను వాడాల్సి వస్తుంది. హైయోసిన్ బ్యుటైల్ బ్రొమైడ్?బుస్కోపాన్: హైయోసిన్ బ్యుటైల్ బ్రొమైడ్ దీన్నే బుస్కోపాన్ అని కూడా అంటారు. ఈ మందును రోగులకు అనేక తీవ్రమైన నొప్పులకు వాడతారు. ఇది ఖరీదు కూడా తక్కువగానే ఉంటుంది. అరియన్ హెల్త్ కేర్ అనే కంపెనీ ఈ మందులను ఎస్7005 సరఫరా చేసింది. అయితే ఈ కంపెనీ తయారు చేసిన మందులు కుడా నాణ్యతా పరీక్షలలో విఫలమయ్యాయి. అయితే మందులను వైద్యశాలలకు సరఫరా చేయలేదు. వీటిని వెనక్కి పంపించాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయిఐరన్, ఫోలిక్ యాసిడ్ సిరప్: ఐరన్, ఫోలిక్ యాసిడ్ ఈ మందును రక్తహీనతకు వాడతారు. ముఖ్యంగా మహిళలు, గర్భిణులు రక్తహీనతతో బాధపడుతుంటారు. దీంతో ఈ మందును ఎక్కువగా వాడాల్సి ఉంటుంది. రక్త హీనతతోనే ఎక్కువ మంది గర్భిణులు కాన్పు సమయంలో మరణిస్తుంటారు. ఇంతటి ముఖ్యమైన ఔషధంలో నాణ్యత లేదు. గత నెలలో ఈ మందులను ర్యాడికో రెమిడీస్ అనే కంపెనీ సరఫరా చేసింది. అయితే అప్పటికే క్షేత్ర స్థాయిలో చాలా మందులను వినియోగించారు.

# కొత్త కేసులు సున్నా

కర్నూలు, మార్చి 31,కరోనా మొదటి దశ ఉధృతిలో భాగంగా ఎక్కువగా ప్రభావితమైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. ముఖ్యంగా రాయలసీమ ముఖద్వారంగా చెప్పుకునే కర్నూలు (ఐబీతీనినీనీశ్రీ) జిల్లాలో అయితే ఇబ్బడిముబ్బడిగా కొవిడ్ కేసులు నమోదయ్యాయి. మరణాలు కూడా భారీగానే నమోదయ్యాయి. కరోనాకు ముందు ఢిల్లీలో జరిగిన ఓ మత కార్యక్రమానికి కర్నూలుకు చెందిన వారు అధికంగా పాల్గొనడం, అప్పుడే వైరస్ వ్యాప్తి చెందడంతో జిల్లాలో కరోనా వైరస్ వేగంగా విజృంభించింది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం కఠిన ఆంక్షలు, నిబంధనలు విధించింది. చాలారోజుల వరకు కానీ పరిస్థితి అదుపులోకి రాలేదు. కొవిడ్ మొదటి దశ అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న జిల్లా అధికారులు రెండో వేవ్, మూడో వేవ్ సమయాల్లో కరోనా నియంత్రణకు గట్టి చర్యలు తీసుకున్నారు. దీంతో మహమ్మారి పూర్తిగా అదుపులోకి వచ్చింది. ఇప్పుడు ఆ జిల్లాలో కరోనా క్రియాశీలక కేసులు సున్నాకు చేరుకోవడం గమనార్హం. కాగా వారం రోజుల (23వ తేదీ) నుంచి కర్నూలు జిల్లాలో కొత్త కరోనా కేసులేవీ నమోదు కావడం లేదు. 23వ తేదీ నాటికే అక్కడ కేవలం ఒకరు మాత్రమే కరోనాతో బాధపడుతున్నారు. అది కూడా నిన్న రికవరీ జాబితాలో చేరిపోవడంతో జిల్లాలో యాక్టివ్ కేసుల సంఖ్య జీరోకు చేరుకుంది. ఇక తాజాగా ఏపీలో మొత్తం 15 కరోనా కేసులు నమోదయ్యాయి. గత వారం రోజుల ట్రెండ్‌ను కొనసాగిస్తూ ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. యాక్టివ్ కేసులు కూడా సున్నా వద్దనే ఉన్నాయి. దీంతో జిల్లా ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు

# మిత్రుడు కోసం సూసైడ్

గుంటూరు, మార్చి 31,స్నేహం ఎంతో గొప్పదని అంటుంటారు. అయితే ఆ స్నేహం లోతెంతో తెలుసుకోవాలంటే మాత్రం అలాంటి స్నేహితం ఏర్పరుచుకోవాలి. కుటుంబసభ్యుల కంటే స్నేహితుల వద్దే మన విషయాలన్నీ పంచుకుంటాం. ఇద్దరి ఆలోచనలు కలిస్తే వారి మధ్య స్నేహం ఏర్పడుతుంది. అలా ఏర్పడిన బంధం రానురాను బలంగా మారుతుంది. తాజాగా గుంటూరు జిల్లాలో ప్రాణానికి ప్రాణంగా ఉండే ఇద్దరు స్నేహితులు ఆత్మహత్య చేసుకున్నారు. స్నేహితుడు లేని లోకంలో తాను జీవించలేనంటూ తనువు చాలించాడుఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది. ప్రత్తిపాడుమండలంలోని అబ్బినేని గుంటపాలెం గ్రామానికి చెందిన విజయ్, కాకుమాను మండలంలోని గార్లపాడులో నివాసముండే బాలరాజు ఇద్దరూ స్నేహితులు. వీరిద్దరూ పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. ప్రస్తుతం ఇద్దరూ ఫైనలియర్ లో ఉన్నారు. అయితే మూడు రోజుల వ్యవధిలో స్నేహితులిద్దరూ బలవన్మరణానికి పాల్పడటం అందరిని కంటతడి పెట్టిస్తోంది. విజయ్, బాలరాజు మధ్య మంచి స్నేహం ఉంది. ఎక్కడికీ వెళ్ళినా ఇద్దరూ కలిసే వెళ్లేవారు. మూడు రోజుల క్రితం బాలరాజు ఇంట్లోని ఫ్యాన్ కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబంలో జరిగిన వివాదాలతో మనస్తాపానికి గురై సూసైడ్ చేసుకున్నాడు. ప్రాణమిత్రుడు బాలరాజు చనిపోవటాన్ని విజయ్ జీర్ణించుకోలేకపోయాడు. బాలరాజు మృతి గురించి విజయ్.. తన తండ్రి మోషేకు చెప్పి బాధపడ్డాడు. కుమారుడి బాధను చూసి తండ్రి మోషే ఓదార్చే ప్రయత్నం చేశాడు. మొదట విజయ్ కొంత కుదుటపడినట్లు అందరూ భావించారు. అయితే మంగళవారం మధ్యాహ్నం బయటకు వెళ్లి వస్తానని వెళ్లిన విజయ్ తిరిగి ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన తల్లిదండ్రులు అతని కోసం వెతకారు. ఈ క్రమంలో కాటూరి వారి చెరువు వద్ద శవమై కనిపించాడు. చీరతో చెట్టుకు ఉరేసుకొని చనిపోయాడు. స్నేహితుడి లేని లోకంలో తానుండలేనని భావించి, బలవన్మరణానికి పాల్పడ్డాడు. మూడు రోజుల వ్యవధిలో ఇద్దరూ స్నేహితులు చనిపోవటంతో గ్రామంలో, కళాశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కాకినాడ నుంచే పవన్ పోటీ

కాకినాడ, మార్చి 31, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ సిటీ నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. ఇందుకు కారణం కూడా ఉంది. పవన్ కల్యాణ్ ప్రతి మీటింగ్‌లోనూ కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై మండిపడుతున్నారు.. విమర్శలు చేస్తున్నారు. ఆ మధ్య జనసేన ఆవిర్భావ సభలో కూడా ఎమ్మెల్యే ద్వారంపూడి తీరు మారకపోతే భీమ్లానాయక్ ట్రీట్మెంట్ ఇస్తానని హెచ్చరించారు. ఆ ప్రకటనతో వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ కాకినాడ సిటీ నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి. జనసేనసభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే ద్వారంపూడి కౌంటర్ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాకినాడ లేదా ఇంకెక్కడి నుంచి పోటీ చేసిన జనసేనానిని ఓడిస్తానని శపథం చేశారు. కాకినాడపై ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నియోజకవర్గంలో ఉన్న సామాజికవర్గాలు.. ఇప్పటి వరకు గెలిచిన అభ్యర్థుల గురించి రకరకాలుగా విశ్లేషిస్తున్నారు. ఆ లెక్కన చూస్తే పవన్ కల్యాణ్ కాకినాడలో పోటీ చేయకపోవచ్చన్నది కొందరి వాదన. 70 ఏళ్లలో కాకినాడ నుంచి కాపు సామాజికవర్గం ఒక్కసారే గెలిచిందని చెబుతున్నారు. ప్రధాన పార్టీలు కూడా కాకినాడ అసెంబ్లీ సీటును కాపులకు ఇవ్వలేదు. కాకినాడలో కాపులు గెలవడం అంత ఈజీ కాదు. తూర్పు గోదావరి జిల్లా కాపు సామాజికవర్గానికి పెట్టని కోట అయినప్పటికీ కాకినాడ సిటీ అసెంబ్లీకి వచ్చే సరికి లెక్కలు సరిపోవడం లేదు. కాకినాడ లోక్‌సభకు మాత్రం పార్టీలు ఏవైనా కాపు అభ్యర్థులు గెలుస్తూ వస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు తాత మల్లిపూడి పళ్లంరాజు మాత్రమే 1955లో కాకినాడ సిటీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దానికి ముందుకానీ.. తర్వాతగానీ ఆ సామాజికవర్గం నుంచి ఒక్కరూ గెలవలేదు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో 2 లక్షల 55 వేల 716 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో కాపు సామజికవర్గం ఓటర్లు 28.6 శాతం. ఇక్కడ గెలుపోటములను నిర్ణయించేది కూడా కాపు సామాజికవర్గమే. కానీ.. కాపు అభ్యర్థి నిలుచుంటే గెలవడం లేదు. విచిత్రం ఏంటంటే.. కాకినాడ పార్లమెంట్ పరిధిలోని మిగిలిన ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాపు అభ్యర్థులకు ఓటర్లు పట్టం కడతారు కానీ.. కాకినాడ సిటీలో సీన్ రివర్స్. కాకినాడ రూరల్‌లో మంత్రి కురసాల కన్నబాబు, పెద్దాపురంలో నిమ్మకాయల పిఠాపురంలో పెండెం దొరబాబు, ప్రత్తిపాడులో పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కాకినాడ ఎంపీ వంగా గీత కూడా కాపు సామాజికవర్గమే. ఈ లెక్కలు చూశాకే ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో రెండుచోట్ల పోటీ చేసి ఓడిపోయారు పవన్ కల్యాణ్. ఈసారి తూర్పుగోదావరి జిల్లా నుంచి పోటీ చేస్తారనే ప్రచారం గట్టిగా వినిపిస్తోంది. కాకినాడ మినహాయించి మూడు సీట్లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్టు టాక్. వాటిల్లో పిఠాపురం, కాకినాడ రూరల్, రాజమండ్రి రూరల్ పరిశీలనలో ఉన్నట్టు చెబుతున్నారు. ఈ మూడు నియోజకవర్గాల్లో కాపుల ప్రభావం ఎక్కువ. ఈ మూడింటిలో ఎక్కడ నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేసినా వార్ వన్‌సైడ్‌గా ఉంటుందనేది జనసేన నేతల అంచనా. మరి.. జనసేనాని ఏం చేస్తారో చూడాలి.

# 3 ఏళ్లలో ఏడుసార్లు పెంపు

విజయవాడ, మార్చి 31, కరెంటు చార్జీలు బాదుడే..బాదుడు. ఈ డైలాగ్ ఇంతకు ముందెప్పుడో విన్నట్టుంది కదా. అవును, విన్నారు. ఒకటి రెండు కాదు చాలాసార్లే విన్నారు. అది ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగనన్న రొటీన్ డైలాగ్. పదే కరెంట్ చార్జీలు బాదుడే బాదుడు అంటూ పదే పదే మౌకుల్లో ఊదరగొట్టి.. ప్రజలను మభ్యబెట్టి.. ఒక్క ఛాన్స్ అంటూ అందలమెక్కారు. ఇప్పుడు ఆయనే కరెంట్ చార్జీలు బాదేసి తనను నమ్మి ఓటేసిన ప్రజల నడ్డి విరగ్గొట్టారు. ఏపీలో భారీగా విద్యుత్ బిల్లులు పెంచుతూ.. సమ్మర్‌లో సామాన్యుడికి కరెంట్ షాక్ ఇచ్చారు జగనన్న. ఇదే విషయంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జగన్‌రెడ్డిని నిలదీశారు. నిప్పుల్లాంటి మాటలతో కడిగేశారు.కరెంటు చార్జీలు బాదుడే.. బాదుడంటూ నాడు దీర్ఘాలు తీశాడని, ఇప్పుడు చార్జీలు భారీగా పెంచి జనానికి షాక్ కొట్టించారని లోకేశ్ మండిపడ్డారు. “మాట తప్పుడుకి బ్రాండ్ అంబాసిడర్.. మడమ తిప్పుడుకి ఐకాన్ జగన్. సీఎం పదవి కోసం జగన్ తొక్కని అడ్డదారి లేదు” అని లోకేష్ ఫైర్ అయ్యారు. సీఎం జగన్‌రెడ్డి మాట ఇచ్చాడంటే.. దానికి రివర్స్ చేస్తాడని.. జగన్‌రెడ్డి, ప్రజలకు వేసవి షాక్ ఇచ్చాడని.. తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేటగిరీలను రద్దు చేసి 6 స్లాబ్‌లను తీసుకొచ్చి ఏపీలో సామాన్యులపై జగన్ సర్కార్ మరో పిడుగు వేసిందని లోకేశ్ విమర్శించారు. ఒక ఏడాదిలో జగన్‌రెడ్డి ఇచ్చే అన్ని పథకాల డబ్బు.. ఏడాది కరెంట్ బిల్లులకే సరిపోనంత స్థాయిలో పెరగనుండడం ఏం బాదుడో సీఎం జగనే చెప్పాలని నిలదీశారు. టీడీపీ హయాంలో ఉచిత విద్యుత్ ఇస్తుంటే అపోహలు సృష్టించడంపైనా, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇస్తే ఇవ్వలేదని చెప్పిన అబద్ధాలపైనా, కరెంటు ఛార్జీలు పెంచకపోయినా బాదుడే బాదుడంటూ తప్పుడు ఆరోపణలు చేయడంపైనా జగన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని లోకేశ్ డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్‌పై మాట తప్పి మోటార్లకు మీటర్లు బిగించినందుకు, కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపినందుకు, మిగులు విద్యుత్‌తో టీడీపీ ప్రభుత్వం అప్పగించిన విద్యుత్ ఉత్పత్తిని లోటు విద్యుత్ స్థాయికి దిగజార్చి కొరతతో కోతలు అమలు చేస్తున్నందుకు, టీడీపీ పాలనలో అమలైన సంస్కరణలతో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిన ఏపీ విద్యుత్ రంగాన్ని జగన్‌రెడ్డి తన విధ్వంసకర విధానాలతో సంక్షోభంలో పడేసినందుకు.. రాష్ట్ర ప్రజల్ని మన్నించమని జగన్ ప్రాథేయపడాలని లోకేశ్ డిమాండ్ దెప్పిపొడిచారు. జగన్‌రెడ్డి మాట ఇస్తే దానికి రివర్స్ చేస్తారని సెటైర్లు వేశారు లోకేశ్. ఫ్యాన్‌కు ఓటేసిన వాళ్లు ఫ్యాన్ స్విచ్ వేయాలంటేనే వణికిపోతున్నారని ఎమ్మెల్సీ అశోక్‌బాబు విమర్శించారు. బొగ్గు కేంద్రాలకు బకాయిలు, సోలార్ ఒప్పందాల రద్దుతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈఆర్‌సీ ధరలపై రివర్స్ టెండరింగ్‌కు వెళ్లే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు పవర్ మేనేజ్‌మెంట్ దేశానికే ఆదర్శమన్నారు. జగన్ మూడేళ్లలోనే 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని అశోక్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మేకల కాపరి దారుణ హత్య

## తలను పట్టుకుపోయిన దుండగులు

ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయి గూడెం మండలం జగ్గిసెట్టి గూడెం గ్రామంలో దారుణం జరిగింది. పొలం లో మేకల మందకు కాపలాగా పడుకున్న వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మేకల మంద కాపరి వనముల పర్వతాలు(60)ను దుండగులు హతమార్చారు. తలనరికి పట్టుకుపోయారు. దీంతో మంచపై తలలేని మొండెంను చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని తల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీశైలంలో అర్ధరాత్రి ఘర్షణ

## కర్నాటక వాసులకు, స్థానిక వ్యాపారులకు వాగ్వాదం

## పలు దుకాణాలు ధ్వంసం

శ్రీశైలం ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంలో బుధవారం అర్ధరాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న ఒక సత్రం ముందు ఉన్న టీ దుకాణం దగ్గర చిన్నపాటి గొడవ ప్రారంభమైంది.ఈ గొడవలో స్థానికులు, కర్ణాటక వాసల మధ్య మాటా మాటా పెరిగి దాడి, ప్రతిదాడికి దారితీసింది. ఈ క్రమంలో స్థానికులు కర్ణాటక వాసిపై గొడ్డలితో దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, శ్రీశైలంలో కర్నాటకవాసిపై దాడి చేయడం జీర్ణించుకోని కన్నడిలు ఆగ్రహంతో స్థానికంగా ఉన్న షాపులను ధ్వంసం చేసి నిప్పటించారు. ఈనేపథ్యంలో ఆలయ పరిసరాల్లో ఉన్న దుకాణాలు, పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పాతాళ గంగ, నంది సర్కిల్, పరిపాలన భవనం ముందు లైన్లల్లోని, తాత్కాలిక షాపులను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని గమనించిన ఈఓ లవన్న, జగద్గురువు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 చెన్న సిద్ధరామ పండితారాధ్య, శివాచార్య, కర్ణాటక స్వామిజీలతో మాట్లాడి ప్రత్యేక పోలీస్ బృందాలతో పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం అక్కడ పోలీసులు భారీగా మోహరించారు.

# దారి తప్పిన కానిస్టేబుల్

ఏలూరు, మార్చి 31, ప్రజలకు రక్షణగా ఉండాల్సిన కానిస్టేబుల్ దారితప్పాడు. దొంగగా మారాడు. మరో దొంగతో జతకలిసి వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతూ పోలీసులకే సవాలుగా మారాడు. పశ్చిమగోదావరి జిల్లా ఉండిలో ఈ దొంగ పోలీస్ చేస్తున్న చైన్ స్నాచింగ్‌లు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారాయ్. స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. ఉండి పోలీస్ స్టేషన్‌లో 2008 నుంచి కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సింగిడి సత్యనారాయణ, మరో యువకుడు బుద్దా సుభాష్ (21)తో కలిసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతూ దొరికిపోయాడు. మహిళ మెడలో నుంచి గోల్డ్ చైన్ లాక్కుని పారిపోతుండగా పట్టుకున్నారు స్థానికులు. చైన్ స్నాచర్లను పోలీసులకు అప్పగించగా, కానిస్టేబుల్ సింగిడి సత్యనారాయణ అసలు రూపం బయటపడింది. పెప్పర్ స్ప్రే కొడుతూ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో ఒప్పుకున్నాడు దొంగ పోలీస్ సత్యనారాయణ. సత్యనారాయణ ఇటీవల క్రికెట్ బెట్టింగ్, ఆన్ లైన్ పేకాటకు అప్పుల పాలయ్యాడు. వాటిని తీర్చేందుకే చోరీల బాటపట్టినట్లు చెప్పాడు. ఈ ఘటనకు సంబంధించి సత్యనారాయణను బుధవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి గొలుసు, కత్తి, పెప్పర్ స్ప్రే బాటిల్, రూ.1,20,000 విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నారు. కైకలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 8 మంది ఐఏఎస్ లకు జైలు శిక్ష

విజయవాడ, మార్చి 31, హైకోర్టు సంచలనాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన ఎనిమిది మంది ఐఏఎస్‌లకు జైలు శిక్ష విధిస్తూ ధర్మాసనం తీర్పునిచ్చింది. కోర్టు తీర్పుతో ఎనిమిది ఐఏఎస్ అధికారులు హైకోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. పొరపాటు అయ్యిందని.. భవిష్యతలో ఇలాంటిది పునావృతం కాకుండా చూస్తామని విన్నవించుకున్నారు. ఐఏఎస్‌ల క్షమాపణలను అంగీకరించిన హైకోర్టు.. జైలుశిక్షకు బదులుగా ఏడాది పాటు ప్రతినెలలో ఒకరోజు సంక్షేమ హాస్టల్‌కు వెళ్లి సేవ చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఏడాది పాటు సంక్షేమ హాస్టల్‌లో ఒక్కపూట భోజనం పెట్టాలని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు సీనియర్ ఐఏఎస్‌లు విజయ్‌కుమార్, శ్యామలరావు, గోపాలకృష్ణ ద్వివేది, బుడితి రాజశేఖర్, శ్రీలక్ష్మి, గిరిజాశంకర్, వాడ్రేవు చినవీరభద్రుడు, ఎంఎం నాయక్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.అయితే.. కోర్టు ధిక్కరణ కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధానంగా గ్రామ సచివాలయ భవనాలను హైస్కూల్ ప్రాంగణాలు, ఇతర ప్రభుత్వ స్థలాల్లో నిర్మించడాన్ని హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. వాటిని వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల నేపథ్యంలో హైకోర్టు కోర్టు ధిక్కరణ కేసును నమోదు చేసింది.కోర్టు ఆదేశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హైకోర్టు ధిక్కరణ కేసును ఇనీషియేట్ చేసిన హైకోర్టు గురువారం విచారణ ప్రారంభించింది. విచారణ అనంతరం ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం? రాష్ట్రంలోని ఎనిమిది మంది సీనియర్ ఐఏఎస్ అధికారులకు రెండు వారాల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

# శ్రీ శైలంలో అర్ధరాత్రి ఉద్రిక్తత

కర్నూలు, మార్చి 31, ఇద్దరి వ్యక్తుల మధ్య టీ కొట్టు దగ్గర మొదలైన గొడవ? విధ్వంసానికి దారి తీసింది. శ్రీశైల క్షేత్రంలో) అర్ధరాత్రి భయానక వాతావరణం ఏర్పడింది. ఆలయ పరిసరాల్లో వీరంగం సృష్టించారు కన్నడ భక్తులు. దేవాలయం పరిధిలోని తాత్కాలిక షాపులను ద్వంసం చేసి.. నిప్పు పెట్టారు. సుమారు 100పైగా దుకాణాలను ధ్వంసం చేశారు కన్నడ భక్తులు. 30 కార్ల అద్దాలను పగలకొట్టారు. 10 బైక్ లు ధ్వంసం చేశారు. శ్రీశైలం పుర వీధుల్లో విధ్వంసం సృష్టించారు. దీంతో ఒక్కసారి భక్తులు భయంతో పరుగులు తీశారు. అయితే అర్ధరాత్రి సమయంలో టీ షాప్ నిర్వాహకుడికి కన్నడ భక్తులకు మధ్య వాగ్వాదం ఈ విధ్వంసానికి దారితీసింది. కన్నడ భక్తుడిపై గొడ్డలితో దాడి చేశాడు టీ షాప్ నిర్వాహకుడు. దీంతో రగిలిపోయిన కన్నడిగులు విధ్వంసం సృష్టించారు. పాతాళ గంగ, నంది సర్కిల్, పరిపాలన భవనం ముందు లైన్లల్లోని, తాత్కాలిక షాపులను పూర్తిగా ద్వంసం చేశారు. అటు, గాయపడ్డ వ్యక్తిని సున్నిపెంట ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.గాయపడ్డ వ్యక్తిని జగద్గురు పీఠాదిపతి పరామర్శించారు. పరిస్థితిని గమనించిన ఈఓ లవన్న, జగద్గురువు పీఠాధిపతి, కర్ణాటక స్వామిజీలతో మాట్లాడి ప్రత్యేక పోలీస్ బృందాలతో పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం ఆలయ పరిసరాల్లో భారీ బందోబస్తు మోహరించారు.భక్తుల విధ్వంసానికి సుమారు 30లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు పోలీసులు. మరోవైపు శ్రీగిరిలో ఉగాది మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. మహోత్సవాలకు భక్తులు లక్షల్లో తరలివస్తున్నారు. మహాక్షేత్రంలో నిన్న అర్ధరాత్రి చోటుచేసుకున్న విధ్వంసకర వాతావరణంతో భక్తులు ఆందోళన చెందారు.

# సోలో బ్రతుకు కాదని...చివరకు ఆత్మహత్య...

బెంగళూర్, మార్చి 31, (న్యూస్ పల్స్)వారిది మామూలు పెళ్లి కాదు. ఆదర్శ వివాహం. అతనో ధనిక రైతు. వ్యవసాయం మినహా మరో వ్యాపకం తెలీదు. నిత్యం పొలం పనుల్లో ఫుల్ బిజీ. పంటనే పెళ్లాంగా.. సాగునే సంతానంగా భావించేవాడు. అలా రైతుగా బాగానే సంపాదించాడు. గ్రామంలో ధనికులకే అసూయ పుట్టేలా.. అందమైన పే..ద్ద బిల్డింగ్ కట్టుకున్నాడు. జీవితం సాఫీగా, హాయిగా సాగిపోతోంది. ఏ చీకూచింతా లేకుండా గడిచిపోతోంది. కానీ, ఒక్కటే ఆయన లైఫ్‌లో లోటు. వయసు మీదపడినా.. మిడిల్ ఏజ్ దాటిపోయినా.. ఆయనకు ఇంకా పెళ్లి కాకపోవడం. అప్పటికే బాగా లేట్ అయిపోవడంతో ఆయన సైతం ఇక పెళ్లి చేసుకో కూడదని అనుకున్నాడు. అలానే సింగిల్‌గా ఉండిపోయారు. అలాంటి ఆ రైతు జీవితంలోకి పరిచయం పేరుతో అడుగుపెట్టింది పొరుగు ఊరు పిల్ల. అప్పటికే ఆమెకు పెళ్లి అయిపోయింది. భర్త ఆమెను వదిలేసి వెళ్లిపోయాడు. అప్పటి నుంచీ ఆమె ఒంటరిగా ఉంటోంది. ఆమె ఈ రైతు గురించి తెలుసుకొని మెల్లిగా దగ్గరైంది. మంచి మాటలు చెప్పి మంచిక చేసుకొని తనతో పెళ్లికి ఒప్పించింది. మొదట పెళ్లికి అతను ఒప్పుకోకపోయినా.. ఆమె ఎలాగోలా అతన్ని మెప్పించి ఒప్పించింది. అలా లేటు వయసులో లేటెస్ట్‌గా.. ఓ ఆలయంలో ఆమె మెడలో మూడుముళ్లు వేశాడు ఆ రైతు. అప్పట్లో వారి పెళ్లికి ఫుల్ పబ్లిసిటీ వచ్చింది. ఆమె అందంగా, వయసులో ఉండటం, అతను సాదాసీదాగా వయసు మళ్లి ఉండటంతో.. సోషల్ మీడియాలో వారి పెళ్లి ఫోటోలు బాగా వైరల్ అయ్యాయి. ట్రోల్ కూడా అయ్యాయి. కొన్నాళ్లు వాళ్లిద్దరూ హ్యాపీ. ఆ తర్వాత ప్రాబ్లమ్స్ స్టార్టెడ్. కట్ చేస్తే.. ఆ తాజాగా ఆ రైతు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. భార్యపై అనుమానాలకు కారణమైంది. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో, బెంగళూరు- హాసన జాతీయ రహదారిలోని చౌడనకుప్పెలో జరిగింది. అతని పేరు శంకరణ్ణ. వయసు ఐదు పదుల పైనే. ఆమె మేఘనా. జస్ట్ 25 ఇయర్స్. వారి పెళ్లి ఓ సెన్సేషన్. ఇప్పుడు అతని చావు అంతే సంచలనం. ఆస్తి కోసమే అతన్ని ఆమె పెళ్లి చేసుకుందంటూ అప్పట్లో అనేక మంది విమర్శలు చేశారు. అవేమీ పట్టించుకోకుండా శంకరణ్ణ తన భార్యను అపురూపంగా చూసుకునేవారు. ఇలాంటిది ఇప్పుడిలా అర్ధాంతరంగా ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. ఇంట్లో గొడవలే ఆయన సూసైడ్‌కి కారణంగా తెలుస్తోంది. గ్రామంలో తాను ఉండలేనని.. బెంగళూరులో కాపురం పెట్టాలని శంకరణ్ణపై మేఘనా

ఒత్తిడి చేసేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఉన్న ఆస్తిని విక్రయించి బెంగళూరులో స్థిరపడాలని ఆమె తరచూ పోట్లాడేదని అంటున్నారు. ఓవైపు వృద్ధురాలైన తల్లిని కాదని.. భార్య మాటలు విని.. ఆస్తిని ఎలా అమ్మేదంటూ ఆయన తీవ్రంగా మనోవేదన పడేవారని అంటున్నారు. సోమవారం రాత్రి కూడా ఇదే విషయమై భార్యాభర్తలకు గొడవ జరిగిందని స్థానికులు చెబుతున్నారు. గొడవ తర్వాత ఇంటి నుంచి కోపంగా బయటకు వెళ్లిన శంకరణ్ణ.. మంగళవారం ఉదయం చెట్టుకు వేలాడుతూ కనిపించారు. అలా ఆయన అందమైన జీవితం సడెన్‌గా విషాదాంతమైంది. శంకరణ్ణ మృతదేహం దగ్గర ఓ లేఖను గుర్తించారు పోలీసులు. మరింత దర్యాప్తు చేస్తున్నారు. పాపం శంకరణ్ణ.. వయసు మీదపడినా బ్యాచ్‌లర్‌గా దర్జాగా బతికిన ఆయన.. పెళ్లి తర్వాత మనఃశాంతి దూరమై.. ఇప్పుడిలా ఏకంగా ప్రాణాలే తీసుకోవడంతో.. ఆయన గురించి తెలిసిన వారంతా బాధపడుతున్నారు. సోషల్ మీడియాలో శంకరణ్ణ జీవితంపై చర్చ జరుగుతోంది.

# జగన్ కు కమిషన్లపై ఉన్న శ్రద్ధ..పేదలపై లేదు

## బొండా ఉమా



అమరావతి సంక్షేమ పథకాల్లో కోత పెట్టేందుకే సీఎం జగన్ కరెంటు ఛార్జీలు పెంచారని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. పేదలు, మధ్యతరగతిపై కరెంటు ఛార్జీలు అధికంగా పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో విద్యుత్ ఛార్జీలు పూర్తిగా తగ్గించేస్తానని ఊరూరా చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతూ ప్రజలను నయవంచన చేస్తున్నారని ధ్వజమెత్తారు.జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ వ్యవస్థ గాడి తప్పిందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆరోపించారు. మద్యం, ఇసుక, గనుల్లో వచ్చే కమిషన్లపై పెట్టిన శ్రద్ధ.. జగన్కు పేదలపై లేదని అన్నారు. ప్రజలపై భారం మోపడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో పేదవర్గాలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. పేదలు, మధ్యతరగతిపై అధికంగా విద్యుత్ చార్జీలు పెంచి... ధనవంతులపై భారం తగ్గించడం పిచ్చి తుగ్లక్ పాలన కాక మరేంటని ప్రశ్నించారు. జగనన్న బాదుడే బాదుడు పథకంలో ప్రజలపై రూ. 38వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపారని బొండా ఉమా మండిపడ్డారు. పాదయాత్రలో విద్యుత్ ఛార్జీలు పూర్తిగా తగ్గించేస్తానని ఊరూరా చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతూ ప్రజలను నయవంచన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా వైకాపా ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని తెలిపారు. ఐదేళ్లలో తెదేపా ప్రభుత్వం ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి రాగానే ధరల స్థిరీకరణ నిధి పెట్టి... ప్రజలపై భారం పడకుండా చేస్తామని అన్నారు.

# మహిళ హత్యకేసులో నిందితులు అరెస్టు

## ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు

కడపకడప జిల్లా పోరుమామిళ్లలో షేక్ మున్నీ అనే మహిళ హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. నిందితులను మీడియా సమావేశంలో ప్రవేశపెట్టారు. ఎస్పి అన్బురాజన్ మాట్లాడుతూ షేక్ మున్ని అనే మహిళపై మహబూబ్ హుస్సేన్ కుటుంబ సభ్యులు దాడి చేశారు. మహబూబ్ హుస్సేన్ రోజు ఇంటికి రాకపోవడంతో కానిస్టేబుల్ జిలానీని మహబూబ్ తండ్రి సంప్రదించాడు. జిలానీ సలహాతో మరో కానిస్టేబుల్‌ను తీసుకుని అద్దెకారులో ఇద్దరు కానిస్టేబుళ్ళు గిద్దలూరు వెళ్లారు. మున్నిని బలవంతంగా గిద్దలూరు నుంచి పోరుమామిళ్ల కు తీసుకొచ్చారు. అక్కడి నుంచి పోరుమామిళ్ళ ఇంటికి తీసుకువచ్చి అక్కడకూడా దాడి చేశారు. బి కోడూరు , కలసపాడులకు చెందిన కానిస్టేబుళ్ళు ఇందులో పాల్గొన్నారు. ఇలాంటి ఘటనలలో పాలొంటే కేసు నమోదు చేయడమే కాకుండా సస్పెండ్‌తో పాటు డిస్మిస్ తదితర చర్యలకు వెనుకాడెది లేదని అన్నారు. సోమవారానికి చార్జ్ షీట్ చేస్తున్నాం. 21 రోజులలో దీనిపై దర్యాప్తు పూర్తిచేసి సబ్మిట్ చేస్తామని అన్నారు. కేసును దిశా పోలీస్ స్టేషన్ కు ఫార్వర్డ్ చేశాం. నిందితులలో 4మహిళలు వున్నారు.

# చిన్నశేష వాహనంపై శ్రీరామచంద్రమూర్తి చిద్విలాసం

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం చిన్నశేష వాహనంపై స్వామివారు భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్టమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీశక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం.వాహన సేవ అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కల్యాణ మండపంలో శ్రీసీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

సాయంత్రం 6.00 నుండి 7.00 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు హంస వాహనంపై శ్రీ కోదండరామస్వామివారు భక్తులకు కనువిందు చేయనున్నారు.

# లారీ బోల్తా?భారీగా ట్రాఫిక్ జామ్

ఒంగోలు ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం దిగువమెట్ట సమీపములోని నల్లమల అటవీ ప్రాంతంలో పాత రైల్వే బ్రిడ్జ్ మలుపువద్ద తెల్లవారు జామున 2 గం సమయంలో ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు 8 గంటలుగా అటు ఇటు వాహనాలు నిలిచిపోఆయి. లారిలోని సరుకు అన్లోడ్ చేసి వాహనాన్ని పక్కకు తీయాడానికి మరోరెండు గంటలు పట్టింది. ఘటన తో నంద్యాల నుండి గిద్దలూరు వచ్చు వాహనాలు,గిద్దలూరు నుండి నంద్యాల వైపు వెళ్లే వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోవడం జరిగింది.అటువాహన దారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన మునిసిపల్ ఛైర్ పర్సన్

మదనపల్లె సచివాలయ ఉద్యోగులు వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉండాలని మదనపల్లె మునిసిపల్ ఛైర్ పర్సన్ వరపన మనూజ సూచించారు. నేడు మదనపల్లె పట్టణంలోని పదవ వార్డు సచివాలయాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈమె వెంట కౌన్సిలర్ సుగుణ ఉన్నారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మనూజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. వాటిని ప్రతి ఇంటికి అందించడానికి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని సూచించారు.

# పంచాంగం పంపిణీ

మదనపల్లె చిత్తూరు జిల్లాలో మొదటి సారిగా పంచాంగాన్ని రాసి, దాన్ని బ్రాహ్మణులకు వితరణగా ఇస్తున్న శివకుమార్ శర్మ అభినందనీయుడని మదనపల్లె ఆర్డీవో మురళి పేర్కొన్నారు. నేడు ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో అత్తూలి శివకుమార్ శర్మ గుణించబడిన పంచాంగమును ఆర్డీవో మురళి చేతుల మీదుగా బ్రాహ్మణ సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒఖబూూ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను మరచి పోరాదన్నారు. మన చిత్తూరు జిల్లాకు సంబంధించి తిరుమల పంచాంగం ఉందని, దానిని వేరే జిల్లాకు చెందిన వారు రాయడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో మొదటి సారిగా పంచాంగాన్ని రాసిన వ్యక్తిగా శివకుమార్ శర్మ నిలవడం అభినందనీయమని, ఈయన మరిన్ని ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# గంగమ్మ జాతర ప్రారంభం

పుంగనూరు భక్తుల పాలిట కల్పవల్లిగా ఖ్యాతి గడించిన పుంగనూరు సుగుటూరు గంగమ్మ జాతర ప్రారంభమైంది. జిల్లాలోనే పెద్ద జాతరగా పేరు గాంచిన ఈ జాతరకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ జాతర ఉగాది ముందు వచ్చే మొదటి మంగళవారం నాడు పుంగనూరు పరిసర ప్రాంతాల్లోని వంద గ్రామాల ప్రజలు నిర్వహిస్తారు. పట్టణంలోని ఎనిమిది ప్రాంతాల్లోని శక్తి ఆలయాల్లో స్థిరపడిన గంగమ్మ సోదరి మణులైన అష్ట గంగమ్మ లకు భక్తులు మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ.

# ప్రేమికుల ఆత్మహత్య

విశాఖపట్నం కాసింకోట మండలం మోసయ్యపేట పంచాయతీ శివారు గోకి వానిపాలెంలో పురుగుల మందు సేవించి యువతి, యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. మృతులు యువకుడు బుచ్చియ్యపేట గ్రామానికి చెందినమజ్జీ శ్రీను , యువతి కె కోటపాడు మండలం చౌడువాడ గ్రామానికి చల్లపల్లి హేమలత గా గుర్తించారు. వారిద్దా ప్రేమికులు గా పోలయిాసులుఅనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# పెట్రోల్ బంక్ లో మోసం..అందోళనకు దిగిన అటో డ్రైవర్లు

తిరుపతి తిరుచానూరు శిల్పారామం పక్కన ఉన్న భారత్ పెట్రోల్ బంక్ లో వాహన దారులను చీటింగ్ చేస్తున్న విషయం బయటపడింది. 3200 కి డిజల్ ఫుల్ ట్యాంక్ అయితే పట్టుకున్న దానికన్నా అదనంగా 3800 రూపాయలు కార్డ్ సైపింగ్ చేసి అదనంగా 500 రూపాయలు తీసుకొన్నారన్న వ్యవహార తీరు గమనించిన ఆటోడ్రైవర్ నిలదీసాడు. ??యాజమాన్యం ఆటో డ్రైవర్లపై దురుసుగా ప్రవర్తించడం తో ఆటో యూనియన్ డ్రైవర్లు ఆందోళనలకు దిగారు. భారత్ పెట్రోల్ బంక్ యాజమాన్యాన్ని గట్టిగా నిలదీయడంతో మీ డబ్బులు తిరిగి ఇస్తాము పొరపాటుగా జరిగింది అంటున్నారు, ఈ విధంగా ఎంతమంది పెట్రోల్ పట్టుకునే వాహనదారులను మోసం చేస్తున్నారు అని ఆటో యూనియన్ డ్రైవర్లు నిలదీసారు. తిరుచానూరు భారత్ పెట్రోల్ బంక్ యాజమాన్యంపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆటో యూనియన్ డ్రైవర్లు కోరారు..

# పెంచిన విద్యుత్ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి

## ఆవాజ్ కమిటీ డిమాండ్

నంద్యాల నంద్యాల ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు యస్ ఎ బాబుల్లా ఆధ్వర్యంలో నంద్యాలలోని విద్యుత్ కార్యాలయంలో డీ ఈ రమణా రెడ్డి కి ఆవాజ్ కమిటీ నాయకులు విద్యుత్ బిల్లులు పెంపు ఉపసంహరణపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ యూత్ కార్యదర్శి సద్దాం హుసేన్, సహ కార్యదర్శి ఇలియాస్, సభ్యులు రిజ్వాన్, కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఆవాజ్ అధ్యక్షుడు యస్ ఏ బాబుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు విద్యుత్ బిల్లుల పెంపుపై నీతి వాక్యాలు చెప్పి అధికారంలోకి వచ్చినప్పటి నుండి తరచు విద్యుత్ బిల్లులు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ప్రమాణ స్వీకారం నాడు పెంచిన విద్యుత్ బిల్లులు తగ్గిస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించి ఈనాడు సామాన్యుడు బ్రతకలేని విధంగా వివిధ పన్నులు వసూలు చేస్తూ ప్రజలను వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యుత్ బిల్లుల పెంపును వెంటనే ఉపసంహరించుకోకపోతే ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాలలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

# విద్యుత్ చార్జీలతో సామాన్యుల నడ్డి విరిచిన జగన్ ప్రభుత్వం

**రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు**

**విద్యుత్ గురించి లాంతరు విసన కర్ర కొనే పరిస్థితి**

**విద్యుత్ కోతలతో బిక్కుబిక్కుమంటూన్న ప్రజలు**



కౌతాళం ( విభారె) సామాన్యులు నడ్డివిరిచి ప్రజలపై పెనుభారం మోపే జగన్ ప్రభుత్వం విద్యుత్ నుంచి లాంతరు విసన కర్రలు కొనే పరిస్థితికి దిగజారిందని రివర్స్ గేర్ పరిపాలన లో జగన్ ప్రభుత్వం ముందు ఉందని సమయం సందర్భం లేకుండా విద్యుత్ కోతలు ఏంటని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు టి ఎన్ ఎస్ ఎఫ్ కార్యదర్శి శివ మూర్తి మరియు సతీష్ నాయుడు మండిపడ్డారు.గురువారం గోతులదొడ్డి గ్రామంలో స్థానిక నివాసంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనంతా నిత్యము కరెంటు కోతలతో... చార్జీల మోత లతో,వాతలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేడు రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచుతూ "టారీఫ్" ను విడుదల చేయడం దారుణమని , జగన్ రాష్ట్ర అభివృద్ధి పేరుతో దోపిడికి, దుబారాకు పాల్పడుతూ... లక్షల కోట్లు అప్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని మండిపడ్డారు. మొన్న చెత్త పన్ను విధించి, నేడు విద్యుత్ చార్జీలు అమాంతంగా పెంచడం సామాన్యుల నడ్డి విరిచడమేనని దుయ్యపడ్డారు. సామాజిక పింఛన్లను, సంక్షేమ పథకాలను తొలగించే కుట్రలో భాగమే విద్యుత్ ఛార్జీలు పెంచారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. అన్నారు. 30 యూనిట్ల వరకు యూనిట్ పై 45 పైసలు,31-75 యూనిట్ల వరకు యూనిట్ పై 91 పైసలు,76-125 యూనిట్ల వరకు యూనిట్ పై 1.40,పైసలు,126-225 యూనిట్ల వరకు యూనిట్ పై 1.57 పైసలు,226-400 యూనిట్ల వరకు యూనిట్ పై 1.16 పైసలు,400 యూనిట్లు దాటితే 55 పైసలు విద్యుత్ చార్జీలు పెంచుతూ టారీఫ్ ను విడుదల చేయడం ఎంతవరకు సబబు కాదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం లో 10 వేల మెగావాట్ల విద్యుత్తును అదనంగా ఉత్పత్తి చేసి, 24 గంటల విద్యుత్ అందించి, ధరల స్థిరీకరణ చేస్తే... జగన్ మాత్రం రెండేళ్లలో కేవలం 900 మెగావాట్ల ను అదనంగా ఉత్పత్తి చేసి నిత్యము కరెంటు కోతలతో... ట్రూ ఆప్ చార్జీల వాతలు పెడుతున్నారని ఆరోపించారు.2018-19 లో చంద్రబాబు తన హయాంలో.. గ్రామాలకు 60 లక్షలు యల్ ఈ డి బల్బులు అందించి గ్రామాలకు వెలుగులు నింపారని గుర్తుచేశారు. ఎన్నికల ముందు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్ అధికారం చేపట్టాక మోటార్లకు మీటర్లు బిగించి వ్యవసాయానికి ఉరితాళ్లు బిగించిన ఘన హీన చరిత్ర ముఖ్యమంత్రి ది అని పేర్కొన్నారు..పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా ఆందోళనలను తీవ్రతరం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సురేష్ నాయుడు, శివమూర్తి, సతీష్ నాయుడు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## పెంచిన విద్యుత్ బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి

### ఆవాజ్ కమిటీ డిమాండ్

నంద్యాల ( విభారె) నంద్యాల ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు యస్ ఎ బాబుల్లా ఆధ్వర్యంలో నంద్యాలలోని విద్యుత్ కార్యాలయంలో డీ ఈ రమణా రెడ్డి కి ఆవాజ్ కమిటీ నాయకులు విద్యుత్ బిల్లులు పెంపు ఉపసంహరణపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ యూత్ కార్యదర్శి సద్దాం హుసేన్, సహ కార్యదర్శి ఇలియాస్, సభ్యులు రిజ్వాన్, కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఆవాజ్ అధ్యక్షుడు యస్ ఏ బాబుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు విద్యుత్ బిల్లుల పెంపుపై నీతి వాక్యాలు చెప్పి అధికారంలోకి వచ్చినప్పటి నుండి తరచు విద్యుత్ బిల్లులు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ప్రమాణ స్వీకారం నాడు పెంచిన విద్యుత్ బిల్లులు తగ్గిస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించి ఈనాడు సామాన్యుడు బ్రతకలేని విధంగా వివిధ పన్నులు వసూలు చేస్తూ ప్రజలను వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యుత్ బిల్లుల పెంపును వెంటనే ఉపసంహరించుకోకపోతే ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాలలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు.



# ఆత్మకూరు నియోజకవర్గం లో సైకిల్ కి పూర్వ వైభవం రానుందా?

ఆత్మకూరు ( విభారె) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవైకాపా అధికారంలోకి వచ్చాక గడిచిన 3 సంవత్సరాలలో ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాలలో తెలుగుదేశం పార్టీ కనీసం ఉనికి కూడా చాటుకోలేక పోయింది . దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో వరుసగా 2 సార్లు బారి మెజారిటీతో గెలవడం, 2వ పర్యాయం ఏకంగా జగన్ క్యాబినెట్లో మంత్రిగా ఎంపిక చేయబడటం ఆయనకు కీలక శాఖలు అప్పగించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిస్తేజం కారణంగా ఆత్మకూరు నియోజక వర్గంలో కూడా దేశం క్యాడర్లో నిరుత్సాహం ఏర్పడింది .ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ కొలుకుంటుందా -తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుందా అనే విషయంపై స్పష్టత లేక దేశం కేడర్ తీవ్ర గందరగోళం పరిస్థితిని ఎదుర్కొంటుంది. 2019 లొ గౌతమ్ రెడ్డి మీద పోటీ చేసి ఓడిపోయిన సీనియర్ నేత బొల్లినేని కృష్ణయ్య నాయుడు ఎన్నికల అనంతరం కనీసం కేడర్ను పట్టించుకోక పోవడం దేశం కేడర్ జీర్ణించుకోలేక పోయింది. పార్టీ కోసం నిలబడి ఎందాకైనా పోరు సాగించే మండల స్థాయి నాయకులు గ్రామ స్థాయి నాయకులు కూడా తమనెవరు పట్టించుకొక పోవడంతో ఎవరికి వారు నిర్లిప్తంగా ఉన్నారు.దీనితో మంత్రి గౌతమ్ రెడ్డి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో ,మండలాలలో తన పట్టును మరింత పెంచి ఆత్మకూరును వైసీపీకి పటిష్టమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దారు. అసలు పార్టీకి నియోజక వర్గ స్థాయి నాయకుడు ఎవరో ,పార్టీ అధిష్టానం ఇంతవరకు స్పష్టం చేయలేకపోవడం కూడా ఆత్మకూరులో దేశం దుస్థితికి కారణమని చెప్పవచ్చు .ఈ క్రమంలో గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన కొమ్మి లక్షయ్య నాయుడు ,బొల్లినేని కృష్ణమ నాయుడు, మాజీ జెడ్పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి గతంలో పార్టీ ఇంచార్జ్ పని చేసిన గుంటూరు కన్నబాబు లలో ఎవరి మధ్య సఖ్యత లేదు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో వైసీపీ అధిక ఏకగ్రీవలు సాధించడమే కాక ,దాదాపు అన్ని మండలాలపై పూర్తి పట్టు సాధించింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మంత్రి గౌతమ్ రెడ్డి ఆకస్మికంగా మరణించడం తో 6నెలల్లో అక్కడ ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. ఇక మర్రిపాడు మండల విషయాన్ని వస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక గత మూడేళ్లు స్తబ్దుగా ఉన్న మండల పార్టీ నాయకులు మంగళవారం పార్టీ 40వ అవిర్బవ సందర్భంగా మండల కేంద్రంలో పసుపు జెండాను రెపరేప లాడించి ,తిరిగి మండలంలో దేశం పార్టీ సజీవంగా ఉందని రుజువు చేయడం మండలంలో దేశం కార్యకర్తలకు సంతోషాన్ని కలిగించింది. ఇదే ఉత్సహంతో మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ మండల నాయకులు ప్రయత్నిస్తారోలేదో వేచి చూడవలసిందే.రేపటి ఉపఎన్నికల నాటికైనా ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందా. ఆత్మకూరు సైకిల్ స్టీరింగ్ సమర్థుల చేతికి అప్పగించబడి సైకిల్ వేగం పెరుగుతుందా అని కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు



# ఉగాది కానుకగా కరెంటు బిల్లులు బాదుడా?

డోన్( విభారె) ఉగాది కానుకగా కరెంటు బిల్లులు బాదుడా అని టీడీపీ డోన్ నియోజకవర్గ ఇంఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు, స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూసామాన్య ప్రజలకు జగన్ రెడ్డి ప్రభుత్వం కరెంటు చార్జీల పెంపుతో ఉగాది శుభాకాంక్షలు చెప్పటం సిగ్గుచేటు.. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని ప్రమాణస్వీకారం నాడు రెండు చేతులూ ఊపుతూ జగన్ ఆవేశంగా చెప్పారు. ఒక చేత్తో ఏదో ఇస్తున్నాము అని చెప్తూ ఇంకొక చేత్తొ ప్రజలను పన్నుల పేరుతో నడ్డి విరుస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి, తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయ్ ... అధికారంలోకి వచ్చాక ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ. 12 వేల కోట్లు లాగేశారు.అనేక పేర్లతో విద్యుత్ ఛార్జీలను పెంచి డబ్బులు లాగేశారు.పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడేలా విద్యుత్ ఛార్జీలు పెంచారు. పేదలు బాధపడాలి.. మధ్య తరగతి వారు ఇబ్బంది పడాలి.. ఇదేనా జగన్ రెడ్డి విధానం.టీడీపీ హయాంలో విద్యుత్ ఛార్జీలను పెంచలేదు.. ఛార్జీలను తగ్గించే దిశగా చంద్రబాబు నాయుడు గారు కృషి చేశారు.ప్రజలందరూ లాంతర్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి తెచ్చారు.చంద్రబాబు పండుగ నాడు నిత్యావసరాలు ఇచ్చి కానుకలిస్తే.. విద్యుత్ ఛార్జీలను పెంచి జగన్ రెడ్డి ఉగాది కానుక ఇచ్చారు. నారా చంద్రబాబు నాయుడు గారు అమలు చేసిన సంస్కరణల వల్ల ఏపీ మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉంది.. ఇప్పుడు ప్రభుత్వ చర్యల వల్ల విద్యుత్ లోటు రాష్ట్రంగా మారింది.నిత్య అవసరాల సరుకులు, గ్యాస్ ధరలు, చెత్త పన్నులు, ఇసుక ధరలతో , ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని త్వరలోనే బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగ ఉన్నారు.. పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలనే తెలుగుదేశం పార్టీ తరపున



# ట్రిపుల్ ఆర్ పై ఆడియన్స్ కంప్లైంట్



యావత్ వరల్డ్ వైడ్ గా వున్న తెలుగు ప్రేక్షకులు ట్రిపుల్ ఆర్ ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా? అని దాదాపు మూడున్నరేళ్లుగా ఎదురుచూశారు. వారి ఎదురుచూపులకు తెరదించుతూ ఎట్టకేలకు ట్రిపుల్ ఆర్ మార్చి 25న వరల్డ్ వైడ్ గా థియేటర్లలోకి వచ్చేసింది. అత్యంత భారీ స్థాయిలో రికార్డు స్థాయి థియేటర్లలో విడుదలైంది. ప్రీమియర్ షోల నుంచే రికార్డుల మోత మోగిస్తున్న ట్రిపుల్ ఆర్ ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచి నార్ ఇండియా స్థాయి బ్లాక్ బస్టర్ అనిపించుకుంది.రిలీజ్ అయిన ప్రతీ చోటి నుంచి ఈమూవీకి ఇదే టాక్ యునానిమస్ గా వినపించింది. దీంతో ట్రిపుల్ ఆర్ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించడం మొదలుపెట్టింది. కేవలం రెండు రోజుల్లోనే బాహుబలి రికార్డుని అధిగ మించి సరికొత్త రికార్డులని తిరగరాస్తోంది. దక్షిణాదితో పాటు ఈ మూవీకి ఉత్తరాదిలోనూ ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ మూవీ విడుదలై ఇప్పటికి నాలుగు రోజులవుతోంది. సినిమా విడుదలైన మూడు రోజుల్లోనూ ట్రిపుల్ ఆర్ ప్రపంచ వ్యాప్తంగా 500 కోట్లు వసూలు చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది.అయితే ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సంచలనాలు సృష్టిస్తున్న ఈ మూవీపై లోకల్ రూరల్ ప్రేక్షకులు ఓ కంప్లైంట్ ని చేశారు. ఇది ఇప్పుడు వైరల్ గా మారి ప్రతీ ఒక్కరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ట్రిపుల్ ఆర్ ని 1920 ప్రీ ఇండిపెండెంట్ ఎరా నేపథ్యంలో సాగే సినిమాగా తెరకెక్కించారు.బ్రిటీష్ కాలం నాటి స్వాతంత్ర్య పోరాటం నేపథ్యంలో రూపొందిన సినిమా కావడంతో అత్యధిక శాతం ఫారిన్ నటులు నటించారు. అంతే కాకుండా సినిమాలో వీరి మధ్య వచ్చే సన్నివేశాల్లో ఎక్కువ భాగం ఇంగ్లీష్ లోనే వారి సంభాషణలు సాగుతున్నాయి.వీటిపైనే ఇప్పుడు ప్రేక్షకులు కంప్లైంట్ చేయడం ఆసక్తికరంగా మారింది. కొన్ని సన్నివేశాల్లో రానా నవదీప్ లతో కొంత మంది ఫారిన్ నటులు చెప్పే డైలాగ్ లకు తెలుగు అనువాదాలు అందించారు. మరి కొన్ని చోట్ల వదిలేశారు. ఎన్టీఆర్ ని కట్టేసి కొడతున్న సందర్భాల్లో అలీసన్ డూడీకి రే స్టీవెన్ సన్ మధ్య వచ్చే డైలాగ్ లకు తెలుగు అనువాదాన్ని జక్కన్న మరిచిపోయారు. అంతే కాకుండా చాలా సన్నివేశాల్లో తెలుగు అనువాదం మిస్సయింది. అవి అర్థం కావడం లేదని అంతే కాకుండా మిగతా కీలక ఘట్టాల్లోనూ తెలుగు అనువాదం మర్చిపోయారని గ్రామీణ ప్రాంతాల ప్రేక్షకులు ట్రిపుల్ ఆర్ టీమ్ కు కంప్లైంట్ చేస్తున్నారట.కొన్ని సన్నివేశాల్లో ఏం జరుగుతోందో తమకు అర్థం కావడం లేదని కనీసం ఆ సన్నివేశాల్లో అయినా తెలుగు టైటిల్స్ వేయండని అంటున్నారట. అయితే గ్రామీణ ప్రేక్షకులు చేస్తున్న ఈ కంప్లైంట్ ని ట్రిపుల్ ఆర్ టీమ్ సీరియస్ గా తీసుకుని తెలుగు సబ్ టైటిల్స్ ని ఏర్పాటు చేస్తుందా? లేక ఇప్పుడు ప్రింట్స్ ని మార్చడం పెద్ద రిస్క్ అని వదిలేస్తుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పూరి 'జనగణమన' : డిలీట్ చేసినా చేయకున్నా ఆ ఫ్యాన్స్ తో ఎటాక్ తప్పదు

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండతో 'లైగర్' సినిమాను పూరి జగన్నాద్ తెరకెక్కించాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న లైగర్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. సినిమాను ఆగస్టు లో విడుదల చేయబోతున్నట్లుగా ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తి అయిన ఇన్నాళ్లు ఏం చేస్తారు అనేది కొందరి ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం అయితే లేదు కాని.. ఈ గ్యాప్ లో పూరి మరియు విజయ్ దేవరకొండ కలిసి మరో సినిమా చేయబోతున్నారు.లైగర్ సినిమా షూటింగ్ పూర్తి అయిన సమయంలో తర్వాత జనగణమన అంటూ పూరి ప్రకటించిన విషయం తెల్సిందే. విజయ్ దేవరకొండతో పూరి జనగణమన సినిమా రావడానికి కాస్త సమయం పట్టే అవకాశం ఉందని అంతా భావించారు. కాని అనూహ్యంగా సినిమా ను వెంటనే ప్రారంభించబోతున్నట్లుగా ప్రకటన వచ్చింది. ప్రస్తుతం ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బ్యాక్ టు బ్యాక్ పూరి రౌడీ ల కాంబో సినిమాలు తెరకెక్కడం హాట్ టాపిక్ గా ఉంది.ఇదే సమయంలో పూరి జగన్నాథ్ పై మహేష్ బాబు అభిమానులు టార్గెట్ చేసేందుకు సిద్దంగా ఉన్నారు. దాదాపు అయిదు ఆరు సంవత్సరాల క్రితం పూరి జగన్నాథ్ సోషల్ మీడియా ద్వారా తాను మహేష్ బాబుతో జనగణమన సినిమాను తీస్తాను అంటూ ప్రకటించాడు. కొన్ని కారణాల వల్ల సినిమా ప్రారంభం అవ్వలేదు. కారణం ఏంటో కాని ఇప్పుడు అదే సినిమా ను పూరి జగన్నాద్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండతో చేసేందుకు సిద్దం అయ్యాడని తెలుస్తోంది.ఒక వేళ మహేష్ బాబు తో అనుకున్న జనగణమన సినిమాను విజయ్ దేవరకొండతో పూరి చేసేందుకు సిద్దం అయితే మాత్రం ఖచ్చితంగా ఆయనపై ట్రోల్స్ ఓ రేంజ్ లో వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆకాశమే హద్దు అన్నట్లుగా మహేష్ బాబు అభిమానులు సోషల్ మీడియా ద్వారా పూరిని టార్గెట్ చేస్తారు. పూరి జగన్నాద్ గతంలో షేర్ చేసిన మహేష్ బాబు జనగణమన పోస్టర్ ను ఎందుకు ఇంకా ఉంచావు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.ఒక వేళ మహేష్ బాబు పోస్టర్ ను కనుక పూరి జగన్నాద్ తొలగిస్తే రచ్చ మరింత ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ పోస్టర్ అలాగే ఉంచితే విమర్శలు తప్పవు.. డిలీట్ చేస్తే మహేష్ బాబు అభిమానులు నెట్టింట ఓరేంజ్ లో ఆయన్ను కుమ్మేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ సమయంలో డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ ఏం చేస్తారు అనేది చూడాలి. మహేష్ బాబు తోనే జనగణమన చేసి ఉంటే బాగుండేది అంటూ అభిమానుల కోరిక.కాని మహేష్ బాబు మరియు పూరిల మధ్య జనగణమన సినిమాకు సంబంధించిన చర్చలు కాని.. అసలు సినిమాకు సంబంధించిన విషయాలు కాని చర్చకు వచ్చిన దాఖలాలు కనిపించడం లేదు. దాంతో రౌడీ స్టార్ వద్దకు ఈ సినిమా వెళ్లి పోయింది.

# రాక్ స్టార్ తో రష్మిక మందన్న రొమాన్స్!

నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్న టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ ని టార్గెట్ చేసి సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. 'పుష్ప' సక్సెస్ తో బ్యూటీ పాన్ ఇండియా హీరోయిన్ గా ఫేమస్ అయింది. ఆ సినిమా విజయంతో బాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుంది. హిందీ చిత్ర పరిశ్రమలో స్థిరపడాలనుకున్న రష్మిక ఆలోచనకు 'పుష్ప' సక్సెస్ పెద్ద పీఠ వేసింది.ప్రస్తుతం అక్కడ వికాస్ భాయ్ దర్శకత్వంలో అమితాబాచ్చన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న' గుడ్ బై' చిత్రంలో నటిస్తోంది. ఇందులో నీతి ప్రజాపతి పాత్రలో నటిస్తోంది. అలా ఆరంభంలోనే బిగ్ స్టార్ తో తెరను పంచుకునే అరుదైన అవకాశం రష్మికకి దక్కింది. ఇటీవలే ఆ సినిమా చిత్రీకరణ కూడా పూర్తయింది. త్వరలోనే రిలీజ్ కానుంది.మరో వైపు శాంతను బాగ్చీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న స్పై థరిల్లర్ 'మిషన్ మజ్ను' లో నటిస్తోంది. ఇందులో సిద్దార్ధ్ మల్హోత్రాకి జంటగా నటిస్తోంది. ఈ సినిమా కూడా చిత్రీకరణ ముగించుకుంది. త్వరలోనే రిలీజ్ కానుంది. ఇలా రెండు బాలీవుడ్ సినిమాలు రిలీజ్ కాకుండానే రష్మిక తాజాగా మరో ఛాన్స్ అందుకున్నట్లు తెలుస్తోంది.టాలీవుడ్ మేకర్ సందీప్ రెడ్డి వంగ బాలీవుడ్ లో 'యానిమల్' చిత్రాన్ని తెరకెక్కించడానికి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో రాక్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో హీరోయిన్ గా రష్మిక ఎంపికైనట్లు చిలవలు ఫలవులుగా మీడియాలో వార్తలొస్తున్నాయి. తాజాగా అది నిజమేనని తెలుస్తోంది. ఆ పాత్రకు రష్మిక అయితే పర్ఫెక్ట్ గా సూటవుతుందని భావించి సందీప్ రెడ్డి లాక్ చేసినట్లు తెలుస్తోంది.బాలీవుడ్ లో ఫేమస్ అయిన కొంత మంది హీరోయిన్లపై టెస్ట్ షూట్ నిర్వహించినప్పటికీ రష్మిక అంత పర్ఫెక్షన్ మిగతా వారిలో దొరకలేదుట. ఈ నేపథ్యంలో రష్మికనే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో రష్మిక రణబీర్ కపూర్ భార్య పాత్రలో నటించనుంది. ఇద్దరి మధ్య ఇంటిమేట్ సన్నివేశాలు ఫరిది దాటే ఉంటాయని సమాచారం. ఇద్దరి కెమిస్ట్రీ కూడా బాగుంటుందని రష్మకని తుదిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. యానిమల్ లో రష్మిక పాత్రకి చాలా ప్రాముఖ్యత ఉంటుంది.హిందీ పరిశ్రమలో స్థిరపడాలనుకుంటోన్న రష్మకకి ఇది మంచి అవకాశం. రాక్ స్టార్ తో రొమాన్స్ చేసిన కొంత మంది భామలు బాలీవుడ్ నే ఏల్తున్నారు. ఆ కోవలో రష్మిక కెరీర్ కూడా ముందుకు సాగిపోవాలని ఆశిద్దాం. ప్రస్తుతం రష్మిక 'పుష్ప' రెండవ భాగంలో నటిస్తోంది. బాలీవుడ్ ఆఫర్ల నేపథ్యంలో తెలుగులో కొత్త సినిమాలకు సైన్ చేయడం లేదని సమాచారం.



# పొట్టి క్రికెట్‌లో అరుదైన క్లబ్‌లో చేరనున్న ధోని



టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోని అరుదైన క్లబ్‌లో చేరనున్నాడు. ఇవాళ (మార్చి 31) లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌లో ధోని మరో 15 పరుగులు చేస్తే.. పొట్టి క్రికెట్‌లో 7000 పరుగుల మైలురాయిని చేరుకున్న ఐదో భారత క్రికెటర్‌గా రికార్డుల్లోకెక్కుతాడు. గతంలో విరాట్ కోహ్లి (10326), రోహిత్ శర్మ (9936), శిఖర్ ధవన్ (8818), రాబిన్ ఊతప్ప (7070) పొట్టి ఫార్మాట్లో 7000 పరుగుల మైలురాయిని చేరుకున్నారు. ప్రస్తుతం ధోని ఖాతాలో 6985 పరుగులు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 14562 పరుగులతో టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. కాగా, ఐపీఎల్ 2022 సీజన్ ఆరంభ మ్యాచ్‌లో (కేకేఆర్) 38 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన ధోని.. పూర్వపు ఫామ్‌ను కనబర్చి అభిమానులను అలరించాడు. అయితే, ఈ మ్యాచ్‌లో ధోని మినహా మిగతా బ్యాటర్లంతా దారుణంగా విఫలం కావడంతో సీఎస్‌కే 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. టాస్ ఓడి ప్రత్యర్థి ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేయగా, ఛేదనలో కేకేఆర్ 18.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుని ఐపీఎల్ 2022 సీజన్‌లో ఘనంగా బోణీ కొట్టింది. కేకేఆర్ ఇన్నింగ్స్‌లో రహానే (44) కీలక నాక్ ఆడగా.. సీఎస్‌కే వెటరన్ బౌలర్ డ్వేన్ బ్రావో (3/20) ఉత్తమ ప్రదర్శన కనబర్చాడు.

## అరె ఇషాంత్ భయ్యా.. ఇదేం కర్మ!

టీమిండియా వెటరన్ పేసర్ ఇషాంత్ శర్మ.. ఒకప్పుడు జట్టులో స్టార్ బౌలర్‌గా వెలుగొందాడు. లంబూ అని ముద్దుగా పిలుచుకునే ఇషాంత్ కొన్నాళ్లపాటు టీమిండియా టెస్టు జట్టులో పెద్దన్న పాత్ర పోషించాడు. షమీ, బుమ్రాల రాకతో ఇషాంత్ ప్రతిభ వెనుకబడిపోయింది. ఆ తర్వాత ఫామ్ కోల్పోయి జట్టుకు క్రమంగా దూరమయ్యాడు. ఈ ఏడాది ఆరంభంలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌ను టీమిండియా 2-1 తేడాతో అప్పగించింది. ఒక రకంగా ఇషాంత్‌కు సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆఖరుదని చెప్పొచ్చు.అంతేకాదు శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు ఇషాంత్‌ను ఎంపిక చేయలేదు. రహానే, పుజారా, సాహాలతో పాటు ఇషాంత్‌ను ఎంపికచేయలేదు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190